## సాంస్కృతిక ప్రతిభను ప్రదర్శించేందుకు స్ప్రింగ్‌స్ప్రీ'25 చక్కని వేదిక..

- ఎన్ఐటీ వరంగల్‌లో స్ప్రింగ్‌స్ప్రీ'25 ప్రారంభం.. - ముఖ్యఅతిథిగా పద్మశ్రీ డాక్టర్ బ్రహ్మానందం






జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

# వరంగల్


హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం

శనివారం 1,మార్చి, 2025 www.prajajyothinews.com పేజీలు : 8




# మారనున్న మామునూర్ రూపు రేఖలు

- వరంగల్ లో ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి అనుమతులు.. మామునూర్ ఎయిర్ పోర్టుకి కేంద్రం గ్రీన్ సిగ్నల్..



**వరంగల్ బ్యూరో, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి):**

వరంగల్ జిల్లా మామునూర్ ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం అనుమతిని మంజూరీ చేసింది. ఈ మేరకు మామునూర్ ఎయిర్ పోర్ట్ కు అనుమతిని మంజూరీ చేస్తూ కేంద్ర పౌరవిమానయాన మంత్రిత్వశాఖ కార్యదర్శి అమిత్ కుమార్ జా, ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ఛైర్మన్ కు లేఖ రాశారు. మామునూర్ విమానాశ్రయాన్ని అభివృద్ధి చేసి, తిరిగి కార్యకలాపాలు ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు విమానాశ్రయ ప్రాధికార సంస్థ అభ్యర్థనకు కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది నిర్ణయం తీసుకుంది. గత పదేండ్లుగా పెండింగ్ లో ఉన్న ఎన్ఓసీని అడ్డంకిని రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి జీఎంఆర్ సంస్థ యాజమాన్యంతో సంప్రదింపులు జరిపి కీలక పాత్ర పోషించారు. దీంతో హెయిల్ తన బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ మీటింగ్ ఏర్పాటు చేసుకొని మామునూర్ విమానాశ్రయ అభివృద్ధికి అడ్డంకిగా ఉన్న 150 కిలోమీటర్ల నిబంధనను సవరిస్తూ ఎన్ ఓ సి ఇచ్చారు. తాజాగా ఈ ఎన్ఓసీని కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ఆమోదించింది ఈ మేరకు కేంద్ర పౌరవిమానయాన మంత్రిత్వశాఖ కార్యదర్శి అమిత్ కుమార్ జా, ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ఛైర్మన్ కు లేఖ ద్వారా తెలిపారు. దీంతో మామునూర్ ఎయిర్ పోర్టు నిర్మాణం మరింత వేగంగా ముందుకు సాగుతుంది.

**వివరాలు 2లో..**

## వరంగల్ మామునూరు ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్...



2

## వేయిస్థంబాల గుడిని సందర్శించిన యూఎస్ కాన్సులేట్ జనరల్..



2

# సాంస్కృతిక ప్రతిభను ప్రదర్శించేందుకు స్ప్రింగ్‌స్ప్రీ'25 చక్కని వేదిక..

**- ఎన్ఐటీ వరంగల్‌లో స్ప్రింగ్‌స్ప్రీ'25 ప్రారంభం..**

**- ముఖ్య అతిధిగా పద్మశ్రీ డాక్టర్ బ్రహ్మానందం**



**వరంగల్ బ్యూరో, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి):**

సాంస్కృతిక ప్రతిభను ప్రదర్శించేందుకు స్ప్రింగ్‌స్ప్రీ'25 చక్కని వేదికని పద్మశ్రీ డాక్టర్ బ్రహ్మానందం తెలిపారు. ఎన్ఐటీ వరంగల్ వార్షిక సాంస్కృతిక ఉత్సవం స్ప్రింగ్‌స్ప్రీ'25 శుక్రవారం సంస్థ ఆడిటోరియంలో డాక్టర్ కే. బ్రహ్మానందం ఘనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన విద్యార్థులతో మాట్లాడారు. ఎన్ఐటీ వరంగల్‌లో తాను పొందిన ఆదరణకు ఆనందం వ్యక్తం చేస్తూ, శ్రోతల్లో ఉన్న ప్రతిభాశాలి విద్యార్థులలో భవిష్యత్తులో కలామ్స్ మరియు బ్రహ్మానందం లు ఉండబోతున్నారని తెలిపారు. అలాగే, విద్యార్థులు ఆరోగ్యాన్ని ప్రధానంగా పరిగణించాలన్న ప్రాముఖ్యతను వివరించారు. ఆరోగ్యకరమైన ఆలోచనలు ఉన్న మనిషి మంచి పనులు చేయగలడని పేర్కొన్నారు. విద్యార్థులు తమ లక్ష్యాలను నిరంతరం అనుసరించి, దృఢ సంకల్పం మరియు కష్టపడి పనిచేస్తే విజయాన్ని తప్పక సాధించగలరని ఆయన సూచించారు. చివరగా, "మంచి చేద్దాం, మంచిగా జీవిద్దాం, ఆనందంగా ఉండండి" అని సందేశం ఇచ్చారు. సాంస్కృతిక ప్రతిభను ప్రదర్శించేందుకు స్ప్రింగ్‌స్ప్రీ'25 వేదికగా నిలుస్తుంది. దేశం నలుమూలల నుండి విద్యార్థులు పాల్గొని సంగీతం, నృత్యం, నాటకం, మరియు ఇతర సాంస్కృతిక పోటీల్లో తమ ప్రతిభను ప్రదర్శించనున్నారు. ఎన్ఐటీ వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి స్ప్రింగ్‌స్ప్రీ'25 ఉత్సవానికి తన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ.. ఈ ప్రతిష్టాత్మక సాంస్కృతిక ఉత్సవాన్ని అద్భుతమైన ప్రారంభంతో ఆరంభించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. విద్యార్థుల సృజనాత్మకతను ప్రోత్సహిస్తూ, వారిలో ఉన్న ప్రతిభను ప్రదర్శించే గొప్ప వేదికగా స్ప్రింగ్‌స్ప్రీ'25 నిలుస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. అదేవిధంగా, పాల్గొనే విద్యార్థులు ఈ వేడుకలో తమ విశేష ప్రతిభను ప్రదర్శించి, ఎన్ఐటీ వరంగల్ ఖ్యాతిని మరింత పెంచాలని ఆకాంక్షించారు. రేపటి ముఖ్యమైన ఈవెంట్స్ఈ ఉత్సవం సంగీతం, నృత్యం, నాటకం, ఫొటోగ్రఫీ, కళలు, మేధోపరీక్షలు, మరియు అనేక ఇతర సాంస్కృతిక పోటీలకు వేదికగా నిలుస్తుంది.

- డాన్స్ రష్: ఉత్సాహభరిత నృత్య పోటీ. సంగీతం ఆడినప్పుడు పాల్గొనేవారు డాన్స్ చేయాలి, పాట ఆగిన వెంటనే నిలబడాలి. ఆలస్యమైన వారు ఎలిమినేట్ అవుతారు.

తానా బానా: జట్లుగా పాల్గొనే ఈ పోటీలో సంస్కృతి, సంప్రదాయాలు, ఆహారం, వస్త్రధారణపై అవగాహన పరీక్షించబడుతుంది. అత్యధిక పాయింట్లు సాధించిన జట్టు విజేతగా నిలుస్తుంది.

- ట్రెజర్ హంట్: సంస్కృతం ఆధారిత బహుమూల వేట, 2-3 మంది సభ్యులతో కూడిన బృందాలు సాహసయాత్రగా ఈ హంట్‌లో పాల్గొంటాయి.
- అన్‌సాల్వ్డ్: మర్డర్ మిస్టరీ పోటీ, మిమ్మల్ని గూఢచారులుగా మార్చే అనుభవం. హంతకుడిని గుర్తించడానికి క్లూస్ డీకోడ్ చేయాలి.
- సోలో ఐడల్: సంగీత ప్రియుల కోసం ప్రఖ్యాత గానం పోటీ. హిందుస్తానీ, కర్ణాటక, పాశ్చాత్య సంగీతంతో పాటు ర్యాప్, ఫోక్ పాటలతో పాల్గొనవచ్చు.
- సోలో ఇన్‌స్ట్రుమెంటల్స్: సంగీత వాయిద్య కచేరీలకు ప్రత్యేకంగా రూపొందించిన పోటీ. రాగాలు, జాజ్, రాక్ సోలోస్, బ్లూస్ తదితర శైలులలో కళాకారులు ప్రదర్శన ఇస్తారు.
- స్ట్రీట్ ఫొటోగ్రఫీ పోటీ: పాల్గొనేవారు 15 నిమిషాల్లో బహిరంగ ప్రదేశాల్లో అత్యుత్తమ ఫొటోలు తీయాలి. అద్భుతమైన ఫొటోలు "ఫ్రేమ్ ఆఫ్ ఫేమ్" లో ప్రదర్శించబడతాయి.
- పోలరాయిడ్ ఫొటోగ్రఫీ: తక్షణ ఫొటో అనుభవం. పాల్గొనేవారు పోలరాయిడ్ ఫొటోలను పొందే అవకాశాన్ని పొందుతారు.
- ఆర్ట్ థెరపీ: చిత్రలేఖనం, డూడ్లింగ్, పెయింటింగ్ ద్వారా వ్యక్తీకరణను ప్రోత్సహించే కార్యక్రమం ఉంటుంది.

ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి, డైరెక్టర్, ఎన్ఐటీ వరంగల్, ప్రొఫెసర్ డి. శ్రీనివాస చార్య, డీన్, స్టూడెంట్ వెల్ఫేర్, ప్రొఫెసర్ పి. శ్యామ్ ప్రసాద్, అధ్యక్షులు, స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్, మరియు ప్రొఫెసర్ బి. శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ (సాంస్కృతిక), స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ హాజరయ్యారు.

# మారనున్న మామునూర్ రూపురేఖలు.

**వరంగల్ బ్యూరో, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి):**

వరంగల్ జిల్లా మామునూర్ ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం అనుమతిని మంజూరీ చేసింది. ఈ మేరకు మామునూర్ ఎయిర్ పోర్ట్ కు అనుమతిని మంజూరీ చేస్తూ కేంద్ర పౌరవిమానయాన మంత్రిత్వశాఖ కార్యదర్శి అమిత్ కుమార్ జా, ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ఛైర్మన్ కు లేఖ రాశారు. మామునూర్ విమానాశ్రయాన్ని అభివృద్ధి చేసి, తిరిగి కార్యకలాపాలు ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు విమానాశ్రయ ప్రాధికార సంస్థ అభ్యర్థనకు కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది నిర్ణయం తీసుకుంది.

గత పదేండ్లుగా పెండింగ్ లో ఉన్న ఎన్ఓసీని అడ్డంకిని రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి జీఎంఆర్ సంస్థ యాజమాన్యంతో సంప్రదింపులు జరిపి కీలక పాత్ర పోషించారు. దీంతో హెయిల్ తన బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ మీటింగ్ ఏర్పాటు చేసుకొని మామునూర్ విమానాశ్రయ అభివృద్ధికి అడ్డంకిగా ఉన్న 150 కిలోమీటర్ల నిబంధనను సవరిస్తూ ఎన్ ఓ సి ఇచ్చారు. తాజాగా ఈ ఎన్ఓసీని కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ఆమోదించింది ఈ మేరకు కేంద్ర పౌరవిమానయాన మంత్రిత్వశాఖ కార్యదర్శి అమిత్ కుమార్ జా, ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ఛైర్మన్ కు లేఖ ద్వారా తెలిపారు. దీంతో మామునూర్ ఎయిర్ పోర్టు నిర్మాణం మరింత వేగంగా ముందుకు సాగుతుంది.

విమానాశ్రయ ప్రాధికార సంస్థ నోట్ నెం. పిఎల్జి /501/వరంగల్ /2025/80 తేదీ 03.02.2025 ప్రకారం, తెలంగాణ ప్రభుత్వం 05.12.2024 మరియు 17.11.2024 తేదీలలో పంపిన లేఖలను ప్రస్తావిస్తూ, హైదరాబాదు ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ (హెయిల్) మామునూర్ ఎయిర్ పోర్ట్ అభివృద్ధికి 'నో అబ్జెక్షన్ సర్టిఫికేట్' (ఎన్ఓసి ) జారీ చేసినట్లు లేఖలో పేర్కొంది. అంతేకాదు, మామునూర్ ఎయిర్ పోర్ట్ అభివృద్ధికి కావాల్సిన 253 ఎకరాల అదనపు భూమిని తెలంగాణ ప్రభుత్వం విమానాశ్రయ ప్రాధికార సంస్థ (ఏ ఏ ఐ )కి అప్పగించేందుకు ఇంతకు ముందే 205 కోట్ల రూపాయలను తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన విషయం తెలిసిందే.

**మామునూర్ ఎయిర్ పోర్టుకి సంబంధించి అదనపు సమాచారం :**

**కేంద్ర ప్రభుత్వం - హైదరాబాదు ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ (హెయిల్ ) మధ్య ఒప్పందం :**

హైదరాబాద్ గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయ నిర్మించేటప్పుడు కేంద్రంతో... హైదరాబాదు ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ (హెయిల్ ) సంస్థ చేసుకున్న ఒప్పందంలోని క్లాజ్ 5.2 లో 25 సంవత్సరాల లోపల, 150 కిలోమీటర్ల పరిధిలో ప్రస్తుతం అందుబాటులో ఉండి అభివృద్ధి చేసేవి మరియు మరో కొత్త దేశీయ/అంతర్జాతీయ విమానాశ్రయానికి అనుమతించరాదని ఆనాడు హెయిల్ కేంద్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. దీంతో ఈ పరిధిలో రాష్ట్రంలో ఇప్పటి వరకు మరో ఎయిర్ పోర్టు నిర్మాణం జరగలేదు. అయితే, రాష్ట్ర ప్రభుత్వం పలుమార్లు అభ్యర్థన చేయగా హెయిల్ తన బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ మీటింగ్ ఏర్పాటు చేసుకొని మామునూర్ విమానాశ్రయ అభివృద్ధికి అంగీకారం తెలిపింది.

# వరంగల్ మామునూరు ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్...

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: ఫిబ్రవరి 28, ప్రజా జ్యోతి.**

వరంగల్ ప్రజల ఎన్నో ఏళ్ల కల నెరవేరునుందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేశారు. వరంగల్ మామునూరు ఎయిర్పోర్ట్ నిర్మాణానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం పట్ల ఎంపీ డా.కడియం కావ్య హర్షం వ్యక్తం చేసారు. మామునూరు ఎయిర్ పోర్ట్ నిర్మాణం కొరకు గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలసి కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖకు లేఖలు అందజేసి విజ్ఞప్తి చేసిన విషయాన్ని గుర్తు చేశారు. మామునూరు ఎయిర్ పోర్ట్ నిర్మాణం కొరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారని వెల్లడించారు. గత పదేండ్లుగా పెండింగ్‌లో ఉన్న ఎన్ఓసీ అడ్డంకిని రాష్ట్ర ప్రభుత్వం జీఎంఆర్ సంస్థ యాజమాన్యంతో సంప్రదింపులు జరిపి, బోర్డులో పెట్టి ఎన్ఓసీ ఇచ్చేలా చేసిందన్నారు. దీంతో హెచ్ఏఐఎల్ తన బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ మీటింగ్ ఏర్పాటు చేసుకొని మామునూరు విమానాశ్రయం అభివృద్ధికి అడ్డంకిగా ఉన్న 150 కిలోమీటర్ల నిబంధనను సవరిస్తూ ఎన్వోసీ ఇచ్చారని పేర్కొన్నారు. దీంతో కేంద్ర ప్రభుత్వం మామునూరు ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. ఇప్పటికే మామునూరు ఎయిర్ పోర్టు భూసేకరణకు తెలంగాణ సర్కార్ 205 కోట్లు విడుదల చేసిందని తెలియజేశారు. భూ సేకరణ పనులు పనులు వేగంగా జరుగుతున్నయని అన్నారు. త్వరలోనే విమానాల రాకపోకలను ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి అదేవిధంగా రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రులకు ఎంపీ కృతజ్ఞతలు తెలియజేసారు

# వేయిస్థంబాల గుడిని సందర్శించిన యూఎస్ కాన్సులేట్ జనరల్..



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: ఫిబ్రవరి 28 , ప్రజా జ్యోతి.**

హనుమకొండలోని చారిత్రక వేయిస్తంబాల గుడిని హైదరాబాద్ లోని యూఎస్ కాన్సులేట్ జనరల్ జెన్నీఫర్ లార్సన్ శుక్రవారం సందర్శించారు. ఆలయ సందర్శనకు వచ్చిన యూఎస్ కాన్సులేట్ జనరల్ జెన్నీఫర్ లార్సన్ కు ఆలయ అర్చకులు, అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. ఆలయంలో రుద్రేశ్వర స్వామికి అభిషేకం నిర్వహించారు. అర్చకులు ఆశీర్వాచనాలు అందజేశారు. అనంతరం ఆలయ అర్చకులు పూలమాల,శాలువలతో యూఎస్ కాన్సులేట్ జనరల్ జెన్నీఫర్ లార్సన్ ను ఘనంగా సత్కరించారు. అదేవిధంగా ఫోర్ట్ వరంగల్ ను సందర్శించారు. యూఎస్ కాన్సుల్ జనరల్ వెంట పర్యాటక శాఖ జిల్లా అధికారి శివాజీ, అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ కుసుమ సూర్యకిరణ్, హనుమకొండ తహసీల్దార్ శ్రీపాల్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.





## ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు జరిగేలా చూడాలి



**మరిపెడ, ఫిబ్రవరి 28(ప్రజాజ్యోతి):**
మహబూబాబాద్ జిల్లా మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి వైద్య సిబ్బంది తో నెల వారి సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. డాక్టర్ రవి మాట్లాడుతూ ప్రతి గర్భిణీ ప్రభుత్వం దవాఖాన లో మొదటి మూడు నెలలో నమోదు అయ్యే విదంగా, ప్రభుత్వ దవాఖాన ప్రసవాలు జరిగే చూడాలని, ప్రతి బుధవారం మరియు శనివారం ల లో జరిగే పిల్లలకు ఇచ్చే వాక్సిన్ క్రమం తప్ప కుండా ఇచ్చి ప్రతిది ఆన్లైన్ అయ్యేల చూడాలన్నారు. అదేవిదంగా టీబి జబ్బు ఉన్నవారిని గుర్తించి క్రమం తప్పకుండా మందులు వాడేలా చూడాలన్నారు. ఆసంక్రిమిక వ్యాధులైన బిపి, షుగర్, ఉన్నవారికి మందులు అందజేయాలన్నారు, తెలంగాణ డైగ్నోస్టిక్ కి క్రమం తప్పకుండా రక్త నమూనాలు పంపాలన్నారు. అదేవిదంగా ప్రతి మంగళవారం, శుక్రవారం నాడు డ్రై డే పాటించాలన్నారు. అదేవిదంగా వేసవి కాలం లో వాడదెబ్బ తగలకుండా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు ప్రతి గ్రామాలలో నిర్వహించాలని, ఓఆర్ఎస్ ద్రావణాలు ప్రజలకు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో సూపెర్వైసోర్ కృష్ణ, సుదర్శన్, ఆచార్యులు పద్మ, లక్ష్మి, పల్లె దవాఖాన సిబ్బంది అఖిల, ఉపేంద్ర, సిరి, ఝాన్సీ, సతీష్, సాయిశ్రీ, తరణి, సరిత ఏఎన్ ఎం ఎస్, ఆశాలు పాల్గొన్నారు. 4

## కంట మహేశ్వర స్వామి పండుగకు ఎస్.ఆర్.ఆర్ ఫౌండేషన్ శీనన్నకు ఆహ్వానం



**రాయపర్తి , ఫిబ్రవరి 28(ప్రజాజ్యోతి):**
మండలంలోని మైలారం గ్రామానికి చెందిన గౌడ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గౌడ కార్మికులు శుక్రవారం హైదరాబాదులోని తన నివాసంలో ఆయన మర్యాదపూర్వకంగా కలిసి ఈ మధ్యకాలంలో నిర్వహించబోయే కంఠమహేశ్వర స్వామి పండుగకు ప్రత్యేక అతిథిగా పాల్గొనాలని కోరుతూ ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో ఆయనను కలిసిన వారిలో మాజీ తాజా జడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, కోల సంపత్ గ్రామ గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు. 6

## మంగపేట ఉన్నత పాఠశాలలో ఘనంగా సైన్స్ సంబరాలు




**మంగపేట, ఫిబ్రవరి 28(ప్రజాజ్యోతి):**
జాతీయ విజ్ఞాన దినోత్సవం పురస్కరించుకుని మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ స్టాల్ మండల విద్యాశాఖ అధికారిని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోదెం మేనక ప్రారంభించి అనంతరం మాట్లాడుతూ వ్యక్తి జీవితంలో సైన్స్ అనేది ప్రముఖ పాత్ర వహిస్తుందని ప్రతి విద్యార్థి సైన్స్ గూర్చిన కొత్త విషయాల గురించి అన్వేషించి శాస్త్రీయపరమైన పరిశోధనలను కొనసాగించడా నికి ప్రయత్నించాలని అన్నారు. ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు క్రాంతి మాట్లాడు తూ సర్ చంద్రశేఖర్ వెంకట రామన్ తన పరిశోధనల ఫలితాన్నిధృవీకరించిన రోజు సందర్భంగా ప్రతీ సంవత్స రం ఫిబ్రవరి 28 న జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకుంటున్నామని విద్యార్థులు శాస్త్రీయ అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. జాతీయ విజ్ఞాన దినోత్సవం సంధర్బంగా సైన్స్ కు సంబంధించిన పలు రకాల ఎగ్జిబిట్లను విద్యార్థు లు ప్రదర్శించడం జరిగింది. ఎగ్జిబిట్లను సందర్శించిన కొత్త బేస్తగూడెం ప్రధానోపాధ్యాయులు చందా భద్రయ్య 1000 రూపాయలను విద్యార్థులకు బహుమతులు కోసం విరాళం అందజేశారు. ఈ సైన్స్ స్టాల్ ను వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, మండల కేంద్రంలోని వైష్ణవి స్కూల్ విద్యార్థులు, ప్రాథమిక పాఠశాల విద్యార్థులు సందర్శించారు. ఈ కార్యక్రమం సందర్భంగా వ్యాయామ గణిత ఉపాధ్యాయులు చంద్రశేఖర్ "మూఢ నమ్మకాలు -వాస్తవాలు"అనే అంశం గూర్చి ప్రయోగాత్మకంగా విద్యార్థులకు వివరించడం జరిగింది. విద్యార్థులకు క్విజ్, వ్యాస రచన పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ప్రథమ ,ద్వితీయ తృతీయ బహుమతులను అందించారు. పాఠశాల ఉపాధ్యాయులు నాగేశ్వర్ రావు, అనంతరావు, మాధురిదేవి, సానికొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి, జే. వెంకటేశ్వర్లు, ప్రవీణ్, సతీష్, అనసూయ, సునీత, నాగేందర్, రాజు, రమేష్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. 5

# బాలయేసు పాఠశాలను సీజ్ చేయాలి

- నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రిన్సిపాల్ పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి : ధర్మబిక్షం




**దేవరుప్పుల, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి) :**
బాల యేసు ఇంగ్లీష్ మీడియం స్కూల్ యాజమాన్యం విద్యాహక్కు చట్టానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని ఏస్ఎఫ్ఐ జనగామ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం మండిపడ్డారు. శుక్రవారం జిల్లా కార్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షురాలు సుమా అధ్యక్షతన ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ధర్మభిక్షం మాట్లాడుతూ దేవరుప్పుల మండల కేంద్రంలోని బాలయేసు ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యా హక్కు చట్టానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తుందని అన్నారు. పేద విద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారనీ 2009 విద్య హక్కు చట్టానికి వ్యతిరేకంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రుల పట్ల నిర్లక్ష్యం వ్యవహరిస్తున్న స్కూల్ ప్రిన్సిపాల్ పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోకుండా స్కూల్ యజమాన్యం అధికారులతో కుమ్మక్కయ్యారని అన్నారు. రెండు నెలల క్రితం స్కూల్ బస్సు కిందపడి రెండు సంవత్సరాల బాబు డ్రైవర్ల నిర్లక్ష్యంతో చనిపోతే డబ్బు ఇస్తే ఎవరు ఏం చేయలేరు అని అహంకారంతో మాట్లాడినారని అన్నారు. స్కూల్ లో ఉన్న బస్సు డైవర్ల కు ఈఎస్ఐ పిఎఫ్ కూడా చెల్లించకుండా డైవర్ల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు. పేద వర్గానికి చెందిన డైవర్ల జీతాలు సమయానికి ఇవ్వకుండా యాజమాన్యం ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. హెవీ లైసెన్సు ఉన్న డైవర్ల ను నియమించాలని నిబంధన ఉన్నా జిల్లా ట్రాన్స్ పోర్ట్ అధికారులతో చేతులు కలిపి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారన్నారు. బస్సులలో రూట్ పర్మిట్, బేసిక్ ఫస్ట్ అయిడ్ కిట్స్ లేవని అన్నారు.

బాల యేసు స్కూల్ ప్రిన్సిపాల్ పై వారి సొసైటీ నాయకులు అతన్ని వెంటనే మార్చి అతని స్వరాష్ట్రానికి పంపాలని డిమాండ్ చేశారు.

విద్యార్థుల పక్షాన విద్యార్థి సంఘ నాయకులు ఎప్పుడూ అండగా ఉంటారని తెలియజేశారు. విద్యార్థి సంఘ నాయకుల గురించి దుష్ప్రచారం చేస్తే జిల్లా వ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ అంశంపై వెంటనే స్పందించి బాల యేసు ఇంగ్లీష్ మీడియం స్కూల్ పై చర్యలు తీసుకొని స్కూల్ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ధర్మ బిక్షం డిమాండ్ చేశారు . బాల యేసు స్కూల్ పై చర్యలు తీసుకుంటామని చెప్పిన అధికారులు స్పందించక పోవడం పై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయనీ ఈ విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. సమస్య పరిష్కారం చూపకపోతే ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పోరాటం చేస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు ఆర్యా రాజేష్ , సౌజన్య , సాత్విక , స్నేహ, శ్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు. 7

## లహరి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకలు



**రాయపర్తి, ఫిబ్రవరి 28(ప్రజాజ్యోతి):**
కరస్పాండెంట్ రవిచంద్ర పరిశోధనలతోనే వైజ్ఞానిక ప్రగతి మెరుగుపడుతుందని, పరిశోధనలపై విద్యార్థులకు ఆసక్తిని పెంచడం , విద్యాసంస్థల ప్రథమ కర్తవ్యమని ,లహరి పబ్లిక్ స్కూల్, కరస్పాండెంట్ తంగెళ్ళ రవిచంద్ర సూచించారు . శుక్రవారం లహరి పబ్లిక్ స్కూల్, రాయపర్తిలో శుక్రవారం జ్యోతి ప్రజ్వలన చేసి జాతీయ సైన్స్ దినోత్సవంను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్. సి. వి. రామన్ సైన్స్ విభాగంలో చేసిన అమోఘమైన సేవలను కొనియాడారు. ఈనాటికి వైజ్ఞానిక రంగంలో భారతదేశం గర్వించదగ్గ స్థాయిలో ఉందని ఆయన అన్నారు. ఆరో తరగతి నుండి ఆయేస, నిధి శ్రీ, వరుణులు ,గ్లాస్ ఎక్స్ పరిమెంట్ ను, అక్షిత రాజేశ్వరిలు సేవ్ వాటర్ ప్రయోగం ను,5వ తరగతి నుండి నక్షత్ర కిడ్నీ ప్రయోగం ను,దివ్య, అక్షయ, సహస్రలు ,వాటర్ సైకిల్ ప్రయోగంను, 4వ తరగతి నుండిసంక్షిత్ ఓలా కానో కృత్యం ను,సాద్విన్, రుత్విక్ ,ఫ్యాన్ ప్రయోగం ను ,నవ్య, ఐశ్వర్య ,కీర్తి ,వాటర్ ప్రయోగంను అమృత ,సింధూజలు, సైన్స్ ఆర్గాన్ కృత్యంను మూడవ తరగతి నుండి హర్షవర్ధన్ నాయక్, ఇల్లు ప్రయోగంను త్రిపురేశ్వరీ గ్లోబు కృత్యంను, నందిని ,సహస్ర ,సుశాంతులు, చంద్రుడు- నక్షత్రాలు ఎక్స్ పరిమెంట్ ను, అనుప్రియ, రీసెంట్ మూన్ ప్రయోగాలను ప్రదర్శించారు . ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తంగేళ్ల రవిచంద్ర , పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తంగెళ్ళ ఉమాదేవి , ఉపాధ్యాయినీలు సబితా, అనురాధ, అన్నపూర్ణ, స్వర్ణలత, భాగ్యలక్ష్మి, జ్యోతి ,స్వాతి, శ్వేత, పూజ ,స్రవంతి ,జరీనా, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం




**మొగుళ్లపల్లి ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి):**
మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు భాగ్య శ్రీ ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సైన్స్ ఉపాధ్యాయులు పిల్లలచే సైన్స్ ప్రయోగ పరికరాలచే కృత్యాలను నిర్వహించి, సైన్స్ లో డ్రాయింగ్ ,వ్యాసరచన మరియు క్విజ్ పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పి డి రాజయ్య ఉపాధ్యాయులు కళ్యాణి, సురేందర్, రాజు, కుమారస్వామి, లలిత, శ్రీకళ స్పందన ,మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. 9

## బీసీ కోటాలో పైడాకుల అశోక్ కు ఎమ్మెల్సీ టికెట్ కేటాయించాలి.

- కాంగ్రెస్ పార్టీ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు



**మంగపేట, ఫిబ్రవరి 28(ప్రజాజ్యోతి):**
బీసీ కోటాలో పైడాకుల అశోక్ కు ఎమ్మెల్సీ టికెట్ కేటాయించాలని ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు అన్నారు. హైదరాబాద్ గాంధీ భవన్ లో జరిగిన కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశానికి ములుగు జిల్లా సోషల్ మీడియా ఇంచార్జి కర్రీ నాగేంద్రబాబు హాజరై అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ సంవత్సరాలుగా ప్రజల కోసం, కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం అహర్నిశలు కృషి చేస్తున్నందున బీసీ కోటాలో ఎమ్మెల్సీ టికెట్ కేటాయించాలని కోరారు. నియోజకవర్గ కోఆర్డినేటర్ ఉబ్బని శ్రీహరి, జిల్లా కోఆర్డినేటర్ సునార్కని సంబశివ రావు, మంగపేట మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ పల్నాటి సంతోష్, ఏటూరునాగారం మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ సోదారి హరీష్, కన్నాయిగూడెం మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ గాందర్ల నర్సింహారావు, తాడ్వాయి మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ గజ్జెల రాజశేఖర్, గోవిందరావు పేట మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ సంగి సందీప్, ములుగు మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ కారం రాజేందర్, వెంకటాపూర్ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ జానపట్ల రాజ్ కుమార్, దూడపాటి అరవింద్, వాజేడు మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ చెన్నం మోహన్ రావు, వెంకటాపురం మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ చెన్నం శరబాబు, కొత్తగూడ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ శిరిగిరి సురేష్, గంగారం మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ గుండగాని శ్రీధర్ పాల్గొన్నారు. 2

# సైన్స్‌పై ఉన్న ఆసక్తిని గుర్తించి విద్యార్థులను ప్రోత్సహించాలి

**-విద్యాశాఖ ములుగు జిల్లా ఏఎంఓ మల్లారెడ్డి**

**వాజేడు, ఫిబ్రవరి 28, ప్రజాజ్యోతి:** ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను విద్యాశాఖ ఏఎంఓ మల్లారెడ్డి, ఎంఈఓ తేజావత్ వెంకటేశ్వరరావు లు శుక్రవారం సందర్శించి పాఠశాలలో విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఎంఓ మల్లారెడ్డి మాట్లాడుతూ సైన్స్ పై ఉన్న ఆసక్తిని గుర్తించి విద్యార్థులను ప్రోత్సహించాలని, విద్యార్థులు సైన్స్ పై మక్కువ పెంచుకోవాలని, నిజజీవితంలో విద్యార్థులకు సైన్స్ ఎంతగానో ఉపయోగపడుతుందని, శాస్త్ర సాంకేతిక రంగాలలో జరుగుతున్న మార్పులను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులు నూతన ఆవిష్కరణలు తయారు చేసేందుకు సిద్ధంగా ఉండాలని, కావలసిన సమాచారాన్ని ఉపాధ్యాయులు, వార్తాపత్రికలు, ఇంటర్ నెట్ ల ద్వారా సేకరించి సృజనాత్మకతతో నూతన ఆవిష్కరణలు ఏర్పాటు చేసే విధంగా విద్యార్థుల కృషి ఉండాలని ఆయన అన్నారు. ఎగ్జిబిటర్ ల తయారికి సహకరించిన సైన్స్ ఉపాధ్యాయులు ఆనంద్, కుమార్ బాబులను ఆయన అభినందించారు. ఎంఈఓ తేజావత్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి అంశాన్ని శాస్త్రీయ దృక్పథంతో చూడాలని, సివి. రామన్ సముద్రంపై ప్రయాణం చేస్తూ అతి తక్కువ ఖర్చుతో రామన్ ఎఫెక్ట్ ని కనుక్కొని ప్రపంచానికి తెలియజేశారని, మన చుట్టూ అనేక అంశాలు సైన్స్ తో ముడిపడి ఉంటాయని, శాస్త్రీయ దృక్పథంతో విద్యార్థులను ప్రయోజకులుగా చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదని, రామన్ ఎఫెక్ట్ కనుగొన్న సందర్భంగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటామని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆనందరావు, ఉపాధ్యాయులు స్వరూప్ సింగ్, మల్లయ్య, ఆనంద్, రవి, కుమార్ బాబు, ప్రభాకర్, రాజేష్, రాజ్యలక్ష్మి, అమ్మాజీ రాని, వస్య, మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు. 26



## ఏనుమాముల బిసి కాంగ్రెస్ మహిళా అధ్యక్ష కార్యదర్శులు ఎన్నిక..

**-అధ్యక్షురాలుగా సర్వ్వా భాగ్య ప్రధాన కార్యదర్శిగా దామెర ఝాన్సీ**

**-పూల బొకే ఇచ్చి సన్మానం చేసిన మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కో-ఆర్డినేటర్ అడుప మహేష్ ఇంతీయాజ్**

వరంగల్, పిబ్రవరి 28, (ప్రజాజ్యోతి):



14 డివిజన్ ఏనుమాముల గ్రామపంచాయతీ ఆవరణలోని వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు ఆదేశానుసారంగా ఏనుమాముల గ్రామంలో బిసి గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. 14 డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ ఆధ్వర్యంలో నూతన కాంగ్రెస్ మహిళా కమిటీని ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటీ అధ్యక్షురాలుగా సర్వ్వా భాగ్య, ప్రధాన కార్యదర్శిగా దామెర ఝాన్సీని ఎన్నుకోన్నారు. అనంతరం శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సయ్యద్ ఇంతియాజ్ మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మహిళలు ఆదర్శంగా నిలవాలని ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏనుమాముల అధ్యక్షులు సౌరం చిన్ని, దామెర ఆనందం, దామెర ప్రవీణ్, సౌరం మాణిక్యం, ప్రకాశం, డిపి సామ్యూల్, ప్రభాకర్, అభిషేకం, సౌరం అభిలాష్ దాస్ సౌరం రాహుల్ వర్ధన్ కోకిల సుధాకర్ జోషి నిరంజన్, ఎస్సీ సెల్ అధ్యక్షులు పస్తం శంకర్, ఎస్ ఆర్ ఎస్ ఆర్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షులు మచర్ల స్టాలిన్, బాలాజీ నగర్ అధ్యక్షులు కడెం కుమార్, పురాణం రవి, పాల్గొన్నారు24

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

**కొత్తగూడ ఫిబ్రవరి 28 ప్రజాజ్యోతి**

కొత్తగూడ మండలం జడ్. పి. హెచ్. ఎస్. పొగుళ్లపల్లి పాఠశాలలో డాక్టర్ సి. వి రామన్, రామన్ ఎఫెక్ట్ కనుగొన్న సందర్భంగా జాతీయ సైన్స్ దినోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చాలా బ్రహ్మాండంగా సృజనాత్మకతతో వైవిధ్యంతో నూతన ప్రయోగాలను ప్రదర్శించారు. అనంతరం ముగ్గుల పోటీలలో వారి యొక్క ప్రతిభను చాటుతూ సైన్స్ ఏక ప్రాముఖ్యతను చాటుతూ రంగురంగుల రంగవల్లులు అలంకరించారు. ఆ తర్వాత జరిగిన సమావేశంలో విద్యార్థులు క్విజ్ పోటీ పాటల పోటీ వ్యాసరచన ఉపన్యాస పోటీలలో వీరి వీరిగా పాల్గొని వారి యొక్క సైన్స్ పట్ల వారికి ఉన్న అభిమానాన్ని తెలియజేస్తూ వారి విజ్ఞానాన్ని ఈ సమావేశానికి ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు నెల్లుట్ల. భాస్కర్ గారు అధ్యక్షత వహించి మాట్లాడుతూ నిత్యజీవితంలో సైన్స్ లేకుండా జీవన పరిణామ క్రమం నాగరికత అభివృద్ధి చెందలేదని, ఎవరైతే శాసన విజ్ఞానంలో ముందున్నారు. ఆ దేశాలు మాత్రమే ఇవాళ ప్రపంచ అభివృద్ధిలో గానీ మానవ అభివృద్ధిలో గానీ ముందు వరుసలో ఉన్నాయి . ఆ విధంగా భారతదేశం కూడా సివి . రామన్ గారు కనుగొన్న రామన్ ఎఫెక్ట్ ద్వారా మొట్టమొదటి నోబెల్ ప్రైజ్ ను గెలుచుకున్న మొదటి భారతీయుడు గారు మొదటి ఆసియా వాసిగాను పేరు ప్రఖ్యాతలు గడించారు వారు వేసిన పునాది ద్వారా ఇవాళ దేశం అనేక రంగాలలో సైన్సును ఉపయోగించుకొని అభివృద్ధి చెంది వాళ్ళ చంద్ర ఎంతో సహాయాన్ని కూడా చేపట్టడానికి ముందున్నదని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సైన్సు ఉపాధ్యాయులు చాలా శ్రమకోర్చి వారికి ఉన్న జ్ఞానాన్ని విద్యార్థులకు పంచుతూ పై కార్యక్రమాలు అన్ని విజయవంతం కావడం కొరకు ఎనలేని కృషిచేసిన సైన్స్ ఉపాధ్యాయులు ఎండి భాషా మియా ఓ సాంబయ్య మరియు ఎం సూరయ్య గారిని ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం ఈ సందర్భంగా అభినందించారు. అనంతరం సైన్సు ఉపాధ్యాయులు ఓ సాంబయ్య గారు మాట్లాడుతూ సైన్స్ విలువను తెలుసుకోవడం ప్రజలందరూ బాలు వారి రంగాలలో అభివృద్ధి చెందాలని తెలియజేస్తూ విద్యార్థులుగా సమాజంలో రేపటి భావి భారత పౌరులుగా ఎంతో ఉన్నతమైన ప్రగతిని శాసన విజ్ఞానం ద్వారా సాధించాలని తెలియజేశారు .

అనంతరం మరొక ఉపాధ్యాయుడు మాట్లాడుతూ ఎండి పాషా మీయ గారు మాట్లాడుతూ సైన్స్ ద్వారా మాత్రమే మానవాళి అభివృద్ధి చెందుతుందని , సైన్స్ నిరుపితమైనదని, ప్రయోగాల ద్వారా మాత్రమే సైన్స్ నిరూపిస్తుందని సైన్స్ ప్రకృతిలో నుండి అనేక మార్పులకు లోన్ అవుతుంది. అనంతరం ఏం సూరయ్య గారు ఉపాధ్యాయులు మాట్లాడుతూ సైన్స్ లేని జీవితం వృధా అని సైన్స్ లేకుండే ప్రగతి ఉండదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ ఈ, నర్సయ్య గారు సీనియర్ ఉపాధ్యాయులు ఎం. సుమన్ ఎం . రాజ్ కుమార్ సి హెచ్ బేబీ, ఎం మాధవి, టి . బిక్షపతి మరియు విద్యార్థులు పాల్గొన్నారు. 11

## శాస్త్ర సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలి



**-ఘనంగా సైన్స్ డే దినోత్సవ వేడుకలు.**

**రాయపర్తి, ఫిబ్రవరి 28(ప్రజాజ్యోతి):** విద్యార్థులు శాస్త్ర, సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల /ప్రిన్సిపల్ ఎస్. సరిత అన్నారు. శుక్రవారం సైన్స్ డే దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల/కళశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో విద్యార్థులు తయారుచేసిన లైవ్ ఆర్గాన్, సోలార్ ఏనర్జీ, వాటర్ ట్యాంక్ అలారం, సెక్యూరిటీ అలారం, అగ్నిపర్వత నమూనా లతోపాటు పలు రకాల నమూనాలను విద్యార్థులు ప్రదర్శించారు. వాటి పనితీరు, ప్రాధా న్యతను ఉపాధ్యాయులకు వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపాల్ సరిత మాట్లాడుతూ మారుతున్న సమాజంలో విద్యార్థులు చదువుతో పాటు శాస్త్ర, సాంకేతిక విజ్ఞానాన్ని నేర్చుకో వాలని, పోటీ ప్రపంచంలో విద్యార్థులు నూతన ఆలోచనలతో ముందుకు సాగాలని సూచించారు. భారతదేశానికి సి. వి రామన్ చేసిన సేవలు మరువలేనివని, గొప్ప శాస్త్రవేత్తల అడుగుజాడల్లో ముందుకు వెళ్లాలని విద్యార్థులను సూచించారు . అనంతరం విద్యార్థులు సైన్స్ దినోత్సవ ప్రాముఖ్య తను తెలియజేసేలా వివిధ రకాల నృత్య ప్రదర్శ నలు, పాటలను పాడి విద్యార్థులు ఘనంగా సైన్స్ డే దినోత్సవాన్ని జరుపుకున్నారు ప్రిన్సిపల్ సరిత, కల్పన, ఉపాధ్యా యులు లీలా, సృజన, కల్పనా, జ్యోతి, సంపూర్ణ , పావని, కళా సంపూర్ణ , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. 8

## నేత్రపర్వంగా శ్రీ భవాని సహిత గణపేశ్వరుడి గ్రామోత్సవం

**-పెద్ద ఎత్తున స్వామి వారిని దర్శించుకున్న భక్తులు**





**గణపురం ప్రజాజ్యోతి ఫిబ్రవరి 28**

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో శివ కళ్యాణ మహోత్సవం అనంతరం శుక్రవారం సాయంత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరుని గ్రామోత్సవం కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో మహిళల కోలాటాల మధ్య ఊరేగింపు నేత్రపర్వంగా కొనసాగింది. ఊరేగింపు మండల కేంద్రంలోని పురవీధుల్లో కొనసాగింది ఈ సందర్భంగా భక్తులు శ్రీ భవాని సహిత గణపేశ్వరుడినిదర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఊరేగింపు సందర్భంగా భక్తులకు ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు, విజయ్ కుమార్ ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. 28

## ఘనంగా కొండేటి కొమురారెడ్డి జన్మదిన వేడుకలు

**-కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేసిన 15వ డివిజన కాంటెస్ట్ కార్పోరేటర్ ఎలాగొండ ప్రవీణ్**



**గీసుగొండ, పిబ్రవరి 28, (ప్రజాజ్యోతి):** వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కొండేటి కొమురారెడ్డి జన్మదినము సందర్భంగా ఎలగొండ ప్రవీణ్, ల్యాదళ్ళ నవీన్, గాజు శ్రీనివాస్, ల్యాదళ్ళ ఆనందం, కందుల అశోక్, గాజు రాజేష్ ఆద్వర్యంలో గొర్రెకుంట అంబేద్కర్ సెంటర్లో కేక్ కట్ చేసి 15వ డివిజన్లోని పారిశుద్ధ కార్మికులకు వాటర్ మెన్స్, ఎలక్ట్రిక్ సిబ్బందికి నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. గొర్రకుంట క్రాస్ వద్ద ఈఎస్ఐ హాస్పటల్ నందు పేషెంట్స్ కి పండ్ల పంపిణీ చేయడం జరిగింది ఫౌండేషన్ ద్వారా అన్నదానం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గ్రామస్తులు సానిటరీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు27

## టి.పి.సి.సి విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న ఝాన్సీ రెడ్డి

**రాయపర్తి, ఫిబ్రవరి 28 , ప్రజా జ్యోతి.**

తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ తొలిసారిగా తెలంగాణకు విచ్చేశారు. ఈ సందర్భంగా, టీ. పీ. సీ. సీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన, హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీ. పీ. సీ. సీ) విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రులు, వివిధ జిల్లా అధ్యక్షులు, కార్పొరేషన్ చైర్మన్లు, పార్టీ సీనియర్ నాయకులు, మరియు పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. మీనాక్షి నటరాజన్ సింప్లిసిటీకి పేరుంది, అందుకే వారి విజ్ఞప్తి మేరకు, టీ. పీ. సీ. సీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఎలాంటి హంగులు, ఆర్భాటాలు లేకుండా సమావేశాన్ని నిర్వహించారు. స్వాగత తోరణాలు, ఫ్లెక్సీలు, బొకేలు, శాలువాలు ఏర్పాటు చేయవద్దని ఆయన నాయకులకు సూచించారు. సమావేశంలో, పార్టీ శ్రేణులతో సమన్వయం, రాబోయే ఎన్నికల వ్యూహాలు, మరియు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడం వంటి అంశాలు చర్చించారు. మీనాక్షి నటరాజన్ పార్టీ కార్యకర్తలకు మార్గదర్శకత్వం అందించారు. రాష్ట్రంలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి సూచనలు చేశారు. ఝాన్సీ రాజేందర్ రెడ్డి నియోజకవర్గంలో పార్టీ కార్యకలాపాలను మెరుగుపరచడం కోసం తన అభిప్రాయాలను పంచుకున్నారు. 00

# మానవ మనుగడకు సైన్స్ మూలం

**-ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్**



**గణపురంఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి):**
మానవ మనుగడకు సైన్స్ మూలాధారం అని భూపాలపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ .రుక్సానా మొహమ్మద్ తెలియజేశారు. జాతీయ సైన్స్ డే ను పురస్కరించుకొని కళాశాల కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్స్ శాఖా వారు ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి హాజరైన ప్రిన్సిపాల్ విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ ఆధునిక ప్రపంచంలో విస్తరిస్తున్న పెనుమార్పులకు శాస్త్ర సాంకేతిక రంగాల పురోగతి ప్రధాన కారణమని అలాంటి సైన్సును సానుకూల పద్ధతిలో వినియోగించుకోవడం ద్వారా మానవాళి అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని తెలిపారు. కంప్యూటర్ సైన్స్ అధ్యాపకులు శ్రీ . దేవేందర్ శ్రీమతి . సమీరా ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా క్విజ్ కార్యక్రమాలను నిర్వహించగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సమావేశంలో పాల్గొన్న అధ్యాపకులు జాతీయ సైన్స్ డే ను ఉద్దేశించి మాట్లాడుతూ సాంకేతిక విప్లవం యొక్క లాభాలను మరియు నష్టాలను గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమం అనంతరం క్విజ్ విజేతలకు బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు. 32

# పదవీ విరమణ చేసిన ఉద్యోగులను సన్మానం చేసిన నర్సంపేట డిపో మేనేజర్



**నర్సంపేట ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి):**
నర్సంపేట డిపోలో ఉద్యోగులు ఏ డి సి పొగాకు సాంబయ్య , కండక్టర్ జయప్రద పదవీ విరమణ చేయుచున్న సందర్బంగా వారికి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ . అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేసి అభినందన సభ ఏర్పాటు చేసి వారికి మెమెంటో పూలదండలతో బహుమతులు ప్రదానంచేసి శాలువాలతో సన్మానం చేశారు . ఈ కార్యక్రమం లో మాట్లాడుతూ ఆర్టీసీలో 38సంవత్సరాలు సుదీర్ఘంగా విశిష్ట సేవలు అందించిన సాంబయ్య, జయప్రద విరమణ తరువాత కుటుంబం తో సంతోషంగా ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు. డిపో ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని పూలమాలలతో, శాలువాలతో, బహుమతులతో ఘనంగా సన్మానం చేసి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ భవానీ, ఎం ఎఫ్ ప్రభాకర్, సెక్యూరిటీ హెడ్ వీరారెడ్డి, టీం, రిటైడ్ ఉద్యోగులు, డిపో సిబ్బంది, వారి బంధువులు, కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. 16

# 17వ వార్డు ఎస్సీ కాలనీ కాపాడండి

**- ఆర్డిఓ వినతి పత్రం అందించిన కాలనీవాసులు**

**నర్సంపేటఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి):**







నర్సంపేట పట్టణంలోని ద్వారక పేట గ్రామ ప్రజలు ఎం వి ఆర్ ఫంక్షన్ హాల్ దగ్గర గల కాలువ ఆక్రమునకు గురి కావడం జరిగిన విషయమై 17వ వార్డు ఎస్సీ కాలనీ సంబంధించిన ఇండ్లు కాలువ వరదకు గురికావద్దని కాలువకు ఆక్రమణకు కారకులైన వారిపై తక్షణ చర్యలు తీసుకొని కాలువ మీద గల పైపులైన్లను తీసివేసి మాకు ఇలాంటి ముంపుకు గురికాకుండా చూడాలని నర్సంపేట మున్సిపల్ కమి షనర్, ఆర్డిఓ,ఎమ్మార్వో, విన్నపం ద్వారా విన్నవించుకున్నాము వారు సకాలంలో చర్యలు తీసుకుని ముంపు ప్రాంతానికి గురికాకుండా చూస్తామని కబ్జాకు గురి చేసిన వారిపై తగు చర్యలు తీసుకుంటామని తెలపడం జరిగింది, ద్వారకపెట్టగల ఆరో వార్డు 17వ వార్డు నందుగల స్మశాన వాటిక గల దారిని కబ్జా చేసి ప్రజలను దాన సంస్కరాలకు పోనీయకుండా భయభ్రాంతులకు గురి చేస్తున్నటువంటి వ్యక్తిపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మార్వో, ఆర్డిఓ, నర్సంపేట మున్సిపల్ కమిషనర్, తెలియజేయడం జరిగినది ఇట్లు ద్వారకా పేట గ్రామ ప్రజలు 17వ వార్డు ప్రజలు వేల్పుల మల్లయ్య వేల్పుల శ్రీనివాస్ వేల్పుల భాస్కర్ పొన్నాల వీర స్వామి పొన్నాల ఎల్ల స్వామి ఇస్రాం బాబు చింత సాంబయ్య ఓరుగంటి నాగరాజు ఆవుల వెంకట నరేందర్ వినతి పత్రం ద్వారా తెలియజేయడం జరిగినది. 23

# సైన్స్ యొక్క ఫలితాలు సామాన్య ప్రజలకు అందాలి

**భీమదేవరపల్లి ఫిబ్రవరి 28,(ప్రజాజ్యోతి):**
జాతీయ శాస్త్రియ దినోత్సవం సందర్భంగా... గట్ల నర్సింగాపూర్ లోని జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ నందు సైంటిఫిక్ స్టడీ ఫోరం (ఎస్ ఎస్ ఎఫ్ ) ఆధ్వర్యంలో విద్యార్థులలో శాస్త్రీయ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఏ. భాగ్యలక్ష్మి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో సైంటిఫిక్ స్టడీ ఫోరం ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ చార్వాక మాట్లాడుతూమనం నిత్య జీవితంలో ఉదయం లేవడంనుండి రాత్రి పడుకునే వరకు ప్రత్యక్షంగా గానీ లేదా పరీక్షంగా గానీ మనము ఉపయోగించే ఎన్నో వస్తువులు, పరికరాలు సైన్సు సూత్రాలపైన ఆధారపడి తయారు చేసిన వాటినే మనం వాడుతున్నాం. శాస్త్రవేత్తలు నూతన ఆవిష్కరణల ఫలితాల కోసం కొన్ని సందర్భాలలో కొన్ని సంవత్సరాలపాటు శ్రమించి వారి వ్యక్తిగత సుఖాలను సైతం త్యాగం చేస్తారు. కొంతమంది శాస్త్ర వేత్తలు తమ జీవితాలను సైతం త్యాగం చేసినవారున్నారు. సివి రామన్ 1930వ సంవత్సరంలోనే భౌతిక శాస్త్రంలో ఎన్నో పరిశోధనలు చేసి రామన్ ఎఫెక్ట్ను కనుగొన్నాంన్నారు. ఈ ప్రయోగానికి ఫలితంగా నోబెల్ ప్రైజ్ ను అందుకున్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే మూఢనమ్మకాల నిర్మూలన చట్టాన్ని తీసుకువచ్చి సమాజంలో మూఢనమ్మకాల నిర్మూలన కోసం చిత్తశుద్ధితో కృషి చేయాలని నేషనల్ సైన్స్ డే సందర్భంగా ప్రభుత్వం అందుకు కృషి చేయాలని డిమాండ్ చేశారు. సైంటిఫిక్ స్టడీ ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పెండ్యాల సుమన్ మాట్లాడుతూ దొంగ బాబాలు ,దొంగ స్వామీజీలు మ్యాజిక్ ట్రిక్కులతో ప్రజలను ఏ విధంగా మోసం చేస్తారో తన మ్యాజిక్ షో ద్వారా చేసి వివరించారు. హారతి కర్పూరం మండించి నోట్లో వేసుకోవడం, ఇసుక నుండి విభూది తీయడం ,డబ్బులను సృష్టించడం, మంచినీటిని మండించడం ఇటువంటి మ్యాజిక్ ట్రిక్కులను చేసి అందులో ఉన్న రహస్యాలను విద్యార్థులకు వివరించారు. విజ్ఞాన శాస్త్రం ఏ విధంగా అభివృద్ధి చెందిందో, శాస్త్రవేత్తలు తమ ఫలితాలను సమాజానికి అందించడం కోసం ఎటువంటి త్యాగాలు చేశారు ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో నరసింహారెడ్డి , వెంకటేశ్వర్లు , రణధీర్ రెడ్డి , ఎస్ ఎస్ ఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు శివాజీ , పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులతోపాటు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. 59



# పాలకుర్తి లో ఉన్నత పాఠశాల జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

**పాలకురిఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి):**
మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా విద్యార్థులు అనేక ఎగ్జిబిట్స్ రూపకల్పన చేసి శుక్రవారం ప్రదర్శించిన అనంతరం ప్రధానోపాధ్యాయులు శోభారాణి మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకొని బాల శాస్త్రవేత్తలుగా ఎదగాలని ,ప్రపంచ దేశాలలో భారత దేశము శాస్త్ర సాంకేతిక రంగాలలో పురోగమించేలా కృషి చేస్తుందని,అదే లక్షత్మకంగా చదివి శాస్త్రవేత్తలుగా కీర్తి గడించాలని అన్నారు. విద్యార్థులు జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగాఉన్నత పాఠశాలలో విద్యార్థులు అనేక ఎగ్జి బిట్స్ రూపకల్పన చేసి ప్రదర్శించాంన్నారు. రంగోలి ద్వారా అనేక శాస్త్రీయ భావనలను అవగాహన కలిగించారని,సైన్స్ టాలెంట్ టెస్ట్ రంగోలి, సైన్స్ ఎగ్స్ బిట్స్, పోస్టర్ మేకింగ్. వంటి ఈవెంట్స్ లలో విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అశోక్ కుమార్, అన్నపూర్ణ, అన్న వజ్జుల నరసింహామూర్తి, మాలతి జయశ్రీ, ఓరుగంటి రమేష్, స్టాప్ సెక్రెటరీ బలరాం, విద్యార్థులు పాల్గొన్నారు. 34



# “మామునూరు ఎయిర్పోర్ట్”.. రాకతో జిల్లా ప్రజలకు మరింత అభివృద్ధి, ఉపాధి..!

**-ప్రధానమంత్రి మోడీకి అభినందనలు తెలిపిన మండల అధ్యక్షులు డీ.చంద్రమౌళి**

**సంగెం,ఫిబ్రవరి28, (ప్రజాజ్యోతి):**
కేంద్ర ప్రభుత్వం వరంగల్ ప్రజల కోసం చిత్తశుద్ధితో పనిచేస్తుందని,బీజేపీ పార్టీ సంగెం మండల అధ్యక్షులు దామెర్రుప్పుల చంద్రమౌళి(సి.యం) అన్నారు .శుక్రవారం రోజున ఆయన మాట్లాడు తూ..ఇప్పటికే స్మార్ట్ సిటీ,హృదయ్ పథకం,అమృత్ స్కింతో నగరాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన ఘనత దేశ ప్రధాని నరేంద్ర మోడీ కే దక్కుతుందని అన్నారు. మామునూరు ఎయిర్పోర్ట్ రాకతో జిల్లా ప్రజలకు మరింత అభివృద్ధి,ఉపాధి లభించునుందని, మామునుర్ ఎయిర్ పోర్టు రాకకు కృషి చేసిన ప్రధాని నరేంద్ర మోడీక ,కేంద్రమంత్రి,బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డికి,కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు37



# వరంగల్ లో ఘనంగా టైలర్స్ డే




**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి):**
ప్రపంచ టైలర్స్ డే దినోత్సవం సందర్భంగా శుక్రవారం వరంగల్ చౌరస్తాలో వాడపల్లి వీరన్న ఆధ్వర్యంలో టైలర్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టైలర్ జెండా ఎగురవేసి పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎంతోమందికి ఉపాధిని కల్పించి కుటుంబ పోషణకు దోహదపడే టైలర్ వృత్తి నేడు అనేక ఒడిదుడుకులకు లోనవుతుందని అన్నారు. రెడీమేడ్ వస్త్ర వ్యాపారం పెరిగినప్పటి నుంచి టైలర్ల జీవనోపాధి తగ్గిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకులు తాళ్ల సంపత్ కుమార్, కర్నే రవీందర్, పెండ్యాల హరిప్రసాద్, వాసుదేవ్, నాగరాజు మరియు నగరంలోని టైలర్స్, షాపింగ్ ఓనర్స్, కుట్టుమిషన్ కార్మికులు, మేర కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. 46

# ఘనంగా మామిడాల రవి పదవీ విరమణ సన్మాన సభ



**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి):**
లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(ఎల్ఐసి) వరంగల్ 2 బ్రాంచ్ కార్యాలయంలో అసిస్టెంట్ గా పనిచేస్తున్న మామిడాల రవి శుక్రవారం పదవీ విరమణ చెందారు. బ్రాంచ్ కార్యాలయంలో ఆత్మీయ వీడుకోలు సమావేశం ఏర్పాటు చేశారు. సీనియర్ బ్రాంచ్ మేనేజర్ హనుమంతు సభాధ్యక్షత వహించగా ఏబీఎం సుధాకర్ ఆధ్వర్యంలో కార్యక్రమ నిర్వహణ గావించారు. బ్రాంచి ఉద్యోగులు, ఏజెంట్లు, పలువురు సిబ్బంది గత 38సం. లుగా ఎల్ఐసి లో వృత్తి బాధ్యతలలో మామిడాల రవి చేసిన సేవలను కొనియాడారు. అనంతరం లియాఫి 1964 బ్రాంచి శాఖ నాయకులు రాజా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మామిడాల రవి దంపతులకు ఘన సన్మానం చేసి బహుమతిని అందజేశారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బందితో పాటు లీయాఫి నాయకులు తండా అశోక్, మల్లాది రాజీరెడ్డి, వంగాల వీరస్వామి, సంతోష్, ఆకుల కుమారస్వామి, రఘునా రెడ్డి, పులి వీరస్వామి, ఆవునూరి కుమారస్వామి, శ్రావణి పాల్గొన్నారు. 40

# ఆరు గ్యారంటీల పథకాలను తక్షణమే అమలు చేయాలి..!

**-ఎంసిపిఐ(యు) మండల కార్యదర్శి ఎం.డి.ఇస్మాయిల్**

**సంగెం,ఫిబ్రవరి 28, (ప్రజాజ్యోతి):** ఆరు గ్యారంటీలు అమలుకై వచ్చే బడ్జెట్లో ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని ఎంసిపిఐ యు మండల కార్యదర్శి కామ్రేడ్ ఎండి ఇస్మాయిల్ అన్నారు. శుక్రవారం రోజున ఎంసిపిఐ యు పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మండలం లోని తహసిల్దార్ రాజ్ కుమార్ కి ఆరు గ్యారెంటీల మీద కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు వాగ్దానాల పై రాష్ట్ర ముఖ్యమంత్రికి పంపించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ..కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని,ఆరు గ్యారెంటీల విషయంలో రైతాంగానికి సంబంధించిన మహిళలకు సంబంధించిన ముఖ్యంగా రెండు లక్షల రుణమాఫీ రైతుబంధు ఏమైందని,ఇప్పటి వరకు రైతులకు రెండు లక్షల రూపాయలు మాఫీ చేయకపోవటం వలన రైతులు అనేక అప్పుల పాలై ప్రవేట్ వ్యక్తుల ద్వారా అప్పులు తీసుకొని కట్టలేక పోతున్నారని, అప్పులపాలైనారు దీనికి కారణం ప్రభుత్వమేననిరెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి ఇప్పటివరకు కొంతమంది రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయకపోవడం బాధాకరమని అన్నారు.



ప్రజా సమస్యల పై బడ్జెట్ ని కేటాయించాలని తక్షణమే వచ్చే అసెంబ్లీ బడ్జెట్లో ప్రత్యేక బడ్జెట్ కేటాయించి ప్రజలకు సౌకర్యలు కల్పించాలని లేని పక్షంలో ప్రజలందరినీ సమీకరించి ఎమ్మార్వో ఆఫీసుల ముందు ప్రజా ఆందోళన చేపడతామని ఈ ఆందోళనకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గోనె రామచందం ,రౌతు శ్రీనివాస్,జక్కా అశోక్, దూడయ్య ,వరికల రామారావు ,ఎనబోతుల సాంబయ్య ,ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నిమ్స్ హాస్పిటల్ కు వెళ్లి పరామర్శించిన సిరికొండ



**గణపురం ఫిబ్రవరి 28, (ప్రజాజ్యోతి):** గణపురం మండలం రంగారావు పల్లి గ్రామ ఉపసర్పంచ్ కుమారస్వామి ఆరోగ్యం బాగాలేక నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నరు విషయం తెలియగానే నిమ్స్ హాస్పిటల్ వెళ్లి పరామర్శించి, సంబధిత వైద్యులతో ఫోన్లో సంప్రదించి మెరుగైన వైద్యం అందించాలని సూచించిన శాసన మండలి ప్రతిపక్షనేత శ్రీ సిరికొండ మధుసూదనాచారి30

# నగరంలో నాయి బ్రాహ్మణుల ఆందోళన

**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి):** క్షౌర వృత్తిలో ఇతర సామాజిక వర్గాలకు చెందిన వ్యక్తులు ప్రవేశించి నాయి బ్రాహ్మణుల జీవనోపాధిని దెబ్బతీస్తున్నారని గ్రేటర్ వరంగల్ నాయి బ్రాహ్మణులు ఆందోళన బాట పట్టారు. శుక్రవారం నగరంలోని పోచమ్మ మైదాన్ 80ఫీట్ల రోడ్ లో ఇతర సామాజిక వర్గానికి (మైనార్టీ) చెందిన వ్యక్తులు సెలూన్ షాపు ఏర్పాటు చేస్తున్నారన్న సమాచారంతో నగర నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కస్తూరి సతీష్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నగర నాయి బ్రాహ్మణులు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా జీవనోపాధి అయిన



కులవృత్తిని ఇతర సామాజిక వర్గానికి చెందినవారు చేయవద్దని హెచ్చరించారు. ఆ షాపు యొక్క యజమానిని మరియు షాపు నిర్వహించే నిర్వాహకుడు సాబీర్ చేత అందరి సమక్షంలో షాపు నిలిపివేస్తున్నాను అని ప్రమాణం చేయించారు. మా నాయి బ్రాహ్మణుల కులవృత్తులకు ఇతర కులస్తులు రావద్దని హెచ్చరించినారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయి బ్రాహ్మణ కమిటీ సభ్యులు రాజేందర్, దశరథం, సతీష్, కుమార్ మధుసూదన్, సందేటి వేణు, నాగరాజు, కర్ణాకర్, కృష్ణ, సదానందం, రాజేష్, యుగేందర్, కన్నయ్య, ఉపేందర్, రమేష్, రాజు, కిరణ్, రవీందర్, సహదేవుడు, మహేష్, రవి, చందర్, శ్రీకాంత్, నవీన్, బిక్షపతి, వెంకట్, పూర్ణచందర్, వెంకటయ్య, యాదగిరి, వెంకట్, దామోదర్, సాంబమూర్తి, శ్రవణ్, సురేందర్, భాస్కర ప్రశాంత్, నవీన్ జెట్టి సాగర్ మరియు తదితరులు పాల్గొన్నారు. 39

# మేరు కులస్తులను బి.సి (ఎ) లో చేర్చాలి



**-మేరు సంఘం మండల అధ్యక్షులు కీర్తి రాజకమల్**

**పాలకుర్తి ఫిబ్రవరి28( ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలో టైలర్స్ డేను మేరు సంఘం మండల అధ్యక్షులు కీర్తి రాజ్ కకమల్ ఆధ్వర్యంలో మేరు కులదైవం శ్రీ శ్రీ శ్రీ జటగిరి శంకర దాసమయ్య ఏలియాస్ చిత్రపటానికి శుక్రవారం పూల మాలలు వేసి నివాళులర్పించి జెండాను ఆవిష్కరించారు. అనంతరం మేరు సంఘం భవనములో ఏర్పాటు చేసిన సమావేశంలో రాజ్ కమల్ పాల్గొని మాట్లాడుతూ కుట్టు మిషన్ పై జీవనం సాగిస్తున్న వృత్తి దారులను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని, సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన మేరు కులస్తుల ను బి.సి (ఎ) లో చేర్చాలని, ప్రభుత్వాన్ని కోరారు. సమాజంలో కుట్టు మిషన్ వృత్తి పై ఆధారపడిన మేరు కులస్తుల జీవనం రెక్కాడితే డొక్కాడని విదంగా అగమ్య గోచరంగా మారిందని, రెడిమేడ్ దుస్తుల పరిశ్రమలతో బతుకు బరువై చాలీ చాలని పనులతో కొట్టుమిట్టాడుతున్న మేరు కులస్తులకు ప్రభుత్వం కమీషన్ ను ఏర్పా టు చేయాలని, తిరిగి చెల్లించని ఋణాలను, వడ్డీ లేని ఋణాలను, అంది ంచా లన్నారు.ప్రతి కుంటుంబానికి ఆటో మెటిక్ జుకీ మిషన్ లు ఇవ్వాలని ప్రభు త్వాన్ని కోరారు. జిల్లా నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి సోమ వెంకన్న, మండల ప్రధాన కార్యదర్శి కొత్తకొండ వాసు, మండల సహాయ కార్యదర్శి గూడూరు లెనిన్, సంగ వెంకటేశ్వర్లు, గూడూరు నిరంజన్ పాల్గొన్నారు. 43

# బంగారుశివలింగానికి పంచామృతాలతో అభిషేకం

**టేకుమట్ల ఫిబ్రవరి 28 ప్రజాజ్యోతి న్యూస్**



టేకుమట్లమండలంలోని చలివాగు, మానేరు వాగులకు నీరు వచ్చి పంటలు పండాలని యాదాద్రి జిల్లా నాగిరెడ్డిపల్లె గ్రామంలో శ్రీ సిద్ధగురు శ్రీరమణానంద మహర్షి ఆశ్రమం మహా పీఠము నందు బంగారు శివలింగాని కి పంచామృతాలతో అభిషేకం చేసిన టేకుమట్ల మండలం విశ్వహిందూ పరిషత్ ప్రగాఢ మండల ప్రధాన కార్యదర్శి నేరెళ్లరామకృష్ణగౌడ్, సతీమణి నేరెళ్ల స్వప్న. వారు మాట్లాడుతూ దేశమంతా సుభిక్షంగా ఆయురారోగ్యాలతో సిరిసంపదలు పాడిపంటలు పండి అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆ పరమశివుడి అనుగ్రహం మన అందరిపై ఉండాలని భక్తితో ప్రగాఢవిశ్వాసంతో. కోరుకున్నామని వారు తెలిపారు45

# మహిళలు కుట్టుమిషన్ శిక్షణా కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**-మహిళల స్వయంఉపాధికి 'సంగెం నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రం'..భరోసా**

**-వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద**

**సంగెం,ఫిబ్రవరి28, (ప్రజాజ్యోతి):** గ్రామీణ ప్రాంత మహిళలు స్వయం ఉపాధి పొందేందుకు కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాలు ఎంతగానో దోహద పడతాయని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద తెలిపారు. శుక్రవారం రోజున మండల కేంద్రంలోని శాంతి మండల సమైక్య-సంగెం ఆధ్వర్యంలో టెక్స్టైల్ పార్కులో భూములు కోల్పోయిన రైతు కుటుంబాలకు ఉచిత కుట్టు శిక్షణా కేంద్రాన్ని ఆమె చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ..కుట్టుమిషన్ శిక్షణ పొందడం ద్వారా మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునే అవకాశం ఏర్పడుతుందని ఆమె అన్నారు. మూడు నెలల పాటు నిర్వహించే ఈ ఉచిత కుట్టు



శిక్షణా కేంద్రాన్ని ప్రతి మహిళా సద్వినియోగం చేసుకొని,ఆర్థికాభివృద్ధి దిశగా అడుగులు వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రవీందర్, తహసీల్దార్ రాజుకుమార్,ఏపిఎం కిషన్, సిసీలు, వివోఏలు,టెక్స్టైల్ పార్క్ లో భూములు కోల్పోయిన మహిళలు,ప్రజాప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు. 38

# సద్గురు సంత్ సేవాలాల్ మార్గం సేవా మార్గమే

**- సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుకోవాలి**

**- సంత్ సేవాలాల్ 286వ జయంతి ఉత్సవాలకు హాజరైన మంత్రి సీతక్క**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** ములుగు జిల్లా కేంద్రంలో సద్గురు శ్రీ సంత్ సేవా లాల్ 286వ జయంతి ఉత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పంచాయతీ రాజ్,స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క హాజరై మాట్లాడారు. ములుగు జిల్లా కేంద్రంలో సంత్ సేవాలాల్ గుడి నిర్మాణానికి స్థలం కేటాయించి నిధులు మంజూరు చేపించి త్వరలో పనులు ప్రారంభించడం జరిగుతుందని,అదేవిధంగా కమ్యూనిటీ హాల్ ఇలా అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందామని మంత్రి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజన అభివృద్ధి కోసం వరాలు కురిపిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు మంత్రి సీతక్క తెలిపారు. సద్గురు శ్రీ సంత్ సేవాలాల్ 286వ జయంతి ఉత్సవాలకు 2 కోట్లు కేటాయించడం జరిగిందని ,సేవా లాల్ ఎంచుకున్న భక్తి,విశ్వాసం, నమ్మకంతో వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లే విధంగా పని చేయాలని అన్నారు. రేపటి తరానికి సేవాలాల్ సేవలను అందించాలని,చరిత్ర లేనిది వర్తమానం లేదు..నేడు లేనిది రేపు లేదు..చరిత్ర పునాదుల మీదే మన జాతి నిర్మితమవుతుందని, సేవా లాల్ ఇచ్చిన శాంతి బోధనలు, సమానత్వం, అహింస స్ఫూర్తితో ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. ఆయన చూపిన శాంతి సమాజం కోసం బంజారాలు పనిచేయాలని, బంజారాలను సంచార జీవితం నుండి విముక్తి కల్పించిన మహనీయుడు సేవాలాల్ అని,బంజారాల స్థిరనివాసం కోసం తండాలు ఏర్పాటు చేసిన గొప్ప వ్యక్తి సేవలాల్ అని,ఆ మహనీయుడి ఆశయాలను భవిష్యత్ తరాలకు అందించడమే ఆయనకిచ్చే నివాళి అని అన్నారు. పాశ్చాత్య సంస్కృతి వెంటపడకుండా మనం మూలాలు మరవద్దని అన్నారు. ఎంత ఎత్తుకు ఎదిగినా జాతి మూలాలు వేష భాషలను మర్చిపోవద్దు మూలాలు పోతే అస్తిత్వం దెబ్బతింటుంది. అప్పుడు హక్కుల గురించి మాట్లాడే అవకాశం ఉండదని,మన జాతి గురించి మనం సగర్వంగా చెప్పుకోవాలి ఆస్తులు హోదాలు కాదు..ఫ్రెండ్లీగా, ఎంత శాంతితో, ఎంత సోదర భవంతో బతుకుతున్నాం అన్నదే ముఖ్యంఐటీడీఏలు ఏర్పాటు చేసింది కాంగ్రెస్ గత సంవత్సరం గతంలో సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టాయని,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం 17వేల కోట్ల ను ఎస్టీ సంక్షేమం కోసం కేటాయించిందని అన్నారు. అన్నివర్గాల ప్రజలఅభివృద్దే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా,బ్లాక్,మండల,గ్రామ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. 44



## ఆకట్టుకున్న సైన్స్ డే వేడుకలు



**గార్ల,ఫిబ్రవరి 28(ప్రజాజ్యోతి):**
విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు విధ్యావైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో దోహదం చేస్తాయని, ప్రిన్సిపాల్ సిస్టర్ జిన్సీ అన్నారు గార్ల మండల కేంద్రంలోని స్థానిక నిర్మల హై స్కూల్ లో వైస్ ప్రిన్సిపల్ కరస్పాండెంట్ సిస్టర్ లు జర్లిన్ మెర్సీ ల ఆధ్వర్యంలో శుక్రవారం విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీటీఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు శివ , జడ్.పి. హెచ్.ఎస్ హెచ్ ఎం శీలంశెట్టి వెంకటేశ్వర్లు లు విచ్చేసి విద్యార్థులు తయారుచేసిన పర్యావరణ రహిత వస్తువులు ఆరోగ్యం పాడి పంటలు చంద్రయాన్ శుభ్రత అగ్నిపర్వతం లాంటి సుమారు 100 కళాఖండాల ప్రదర్శనలు ఏర్పాటు చేయగా వాటిని తిలకించారు విద్యార్థులు శ్రావణి ,వర్షిత రైన్ వాటర్ హార్వెస్టింగ్ , సైన్స్ ను ఆటలతో కలుపుతూ రూపొందించిన కళా కండాలు ఎంత గానో ఆకట్టుకున్నాయి అనంతరం విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడతూమనిషి జీవితంలో ప్రతి మెట్టులోనూ సైన్స్ ఎంతో ఉపయోగకరంగా మారిందన్నారు. సైన్స్ లేనిదే జీవితం లేదన్నారు. విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీసే లక్ష్యంతోభవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా వినూత్న ఆలోచనలతో విద్యార్థులు ముందుకు వెళ్లేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలన్నారు. ప్రధానంగా వాతావరణ కాలుష్యం, ప్లాస్టిక్ వినియోగం వంటివి రోజు రోజుకూ పెరుగుతన్న నేపథ్యంలో వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై విద్యార్థులు తమ మెదడు కు పదును పెట్టి నూతన ఆవిష్కరణలు రూపొందించి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు ఈ కార్యక్రమం లోఈ కార్యక్రమంలో సిస్టర్స్ కొచ్చు తెరెసా సిస్టర్ జీనా , సిస్టర్ లిస్సి ఉపాధ్యాయులు ప్రవీణ్, నరేష్ రవి , శివకృష్ణ సురేందర్ శేఖర్ శ్రీనివాసు నాగమల బాలస్వామి సరిత శిరోమణి కరుణ రమణా లావణ్య జోబి సినీ అక్సా నజియా సుల్తానా పర్జన సౌందర్య రోషిని మరియా సీజీ పాల్గొన్నారు. 49

## ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలును వేగవంతం చేయాలి

**- ఎం సిపిఐయు రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబురావు.**

**నర్సంపేట/(ప్రజాజ్యోతి):**



ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన 6 గ్యారంటీల అమలును వేగవంతం చేయాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఏ విధమైన షరతులు లేకుండా అర్హులందరికీ అందేలా ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎం సి పి ఐ యు రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబురావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా దుగ్గొండి మండల తహసిల్దార్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పలు డిమాండ్లతో కూడిన మెమొరండాన్ని సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడిచిన 10 సంవత్సరాల క్రితం పాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పుడు విధానాలను అవలంబించకుండా పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపికను చేపట్టాలని, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించుటకు సరైన విధానాలతో ముందుకు పోవాలని ఆశించి ప్రజలు అవకాశం ఇచ్చారనే అంశాన్ని మరచిపోరాదని, లేని పక్షంలో ప్రజలను చైతన్యం చేసి ఉద్యమాలను నిర్మిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల సహాయ కార్యదర్శి ఎల్లబోయిన రాజు, సీనియర్ నాయకులు పేర బోయిన చేరాలు, బత్తిని కుమారస్వామి, పకిడె చంద్రరావు తదితరులు పాల్గొన్నారు. 13

## మామునూరు ఎయిర్పోర్ట్ నిర్మాణానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్

**- హర్షం వ్యక్తం చేసిన రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర**

**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి):**



వరంగల్ మామునూరు ఎయిర్పోర్ట్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం శుక్రవారం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు కెసిఆర్ సూచనల మేరకు రాజ్యసభలో అనేకమార్లు కేంద్రానికి విజ్ఞప్తి చేసిన విషయాన్ని గుర్తు చేశారు. వరంగల్ ప్రజల చిరకాల కోరిక అయిన ఎయిర్పోర్ట్ పనులను ఇప్పటికైనా ఆలస్యం చేయకుండా వెంటనే ప్రారంభించాలని అన్నారు. ఇప్పటికీ 696 ఎకరాల భూసేకరణ పూర్తికాగా మరో 253 ఎకరాలు సేకరించి ఎయిర్పోర్టు పనులు ముమ్మరం చేయవలసిందిగా కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు51

## మేరు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా టైలర్స్ డే ఉత్సవాలు

**- టైలర్స్ డే సందర్భంగా జెండాను ఆవిష్కరించిన మేరు సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు శ్రీ పెండ్యాల హరిప్రసాద్ మేరు**

**- టైలర్ షాపులకు ఉచిత విద్యుత్ ఇవ్వాలి**

**- మేరు సంఘం జిల్లా అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ మేరు**



**నెక్కొండ ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి):**
ప్రపంచ టైలర్స్ డే సందర్భంగా నెక్కొండ మండల కేంద్రంలో నెక్కొండ మండల మేరు సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కీర్తి వెంకటేశ్వర్లు మేరు, కొత్తకొండ గణేష్ మేరు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మేరు సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు శ్రీ పెండ్యాల హరిప్రసాద్ మేరు హాజరై కుట్టు మిషన్ ను ఆవిష్కరించిన విలియమ్స్ హొవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం టైలర్స్ డే జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా మేరు సంఘం అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ మేరు మాట్లాడుతూ..కుట్టు మిషన్ ను కనిపెట్టిన విలియమ్స్ హొవ్ జయంతిని ప్రపంచ టైలర్స్ డే గా జరుపుకుంటున్నామని అన్నారు. కుట్టు మిషన్ పై ఆధారపడి చాలామంది ప్రజలు జీవిస్తున్నారని వారిని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. టైలర్ షాపులకు ఉచితంగా విద్యుత్ ఇవ్వాలని, టైలర్ పని చేస్తున్నప్పుడు చూపు మందగిస్తున్నందున 50 సంవత్సరాలు నిండిన టైలర్స్ లకు ఆసరా పింఛన్లు మంజూరు చేసి, ప్రభుత్వం అందుకోవాలని కోరారు. రెడీమేడ్ దుస్తులు వచ్చి, కుట్టు మిషన్ మీద ఆధారపడి జీవిస్తున్న వారి పొట్టగొడుతున్నారని, అలాంటి వారికి ప్రభుత్వం సబ్సిడీ రుణాలు అందించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేరు సంఘం నెక్కొండ పట్టణ అధ్యక్షులు పెండ్యాల శ్రీనివాస్ మేరు, జిల్లా ఉపాధ్యక్షులు కొత్తకొండ విద్యాసాగర్ మేరు, పట్టణ ప్రధాన కార్యదర్శి రామగిరి సతీష్ మేరు, కోశాధికారి గట్ల వరుణ్ మేరు,మేరు సంఘం నాయకులు కీర్తి ఉప్పలయ్య మేరు, పొడిసెట్టి సత్యం మేరు, కీర్తి సురేష్ మేరు,కీర్తి కుమార్ మేరు, పెండ్యాల రాజు మేరు,కీర్తి శ్రీనివాస్ మేరు, కీర్తి యాదగిరి మేరు,రామగిరి నరేష్ మేరు, కీర్తి మోహన్ మేరు, సంఘ రాజేష్ మేరు, ఎస్ కే యాకూబ్, తేజావత్ రమేష్, తదితరులు పాల్గొన్నారు. 36

## బహుజన వీరుడు సర్వాయి పాపన్న

**- విగ్రహ దాత బయ్య సోమన్న**

**మరిపెడ,ఫిబ్రవరి28(ప్రజాజ్యోతి)**
అన్ని కులాలను ఏకం చేసి ఆసియా ఖండంలోనే 33 కోటలను జయించిన, బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని,దేశ స్వాతంత్ర్య పోరాటానికి ఊపిరిలుదిన త్యాగశీలి పాపన్న అని గుండెపుడి గౌడ నాయకుడు బయ్య సోమన్న అన్నారు. శుక్రవారం మరిపెడ మండలంలోని గుండెపుడి గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తొలుత గ్రామ గౌడ పెద్దలతో కలిసి సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఆవిష్కరించి అనంతరం విగ్రహానికి పూల మాలలు వేసి పాపన్న దేశ ప్రజల కోసం చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. అనంతరం గ్రామంలో గౌడ కులానికి చెందిన మహిళలు కాటమయ్య పండుగ సందర్భంగా జల బిందెలను ఆలయానికి తీసుకెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో తన జాతి కోసం ప్రాణ త్యాగానికై సిద్ధపడ్డాడని,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నాడు ఆంగ్లేయులతో పోరాటాలు చేసిన మహనీయుడు పాపన్న అని కొనియాడారు. అలాంటి మహనీయుడి విగ్రహాన్ని గ్రామంలో ఏర్పాటు చేయటంతో యువతకు స్ఫూర్తి లభిస్తుందన్నారు. ఈ సందర్భంగా గౌడ కులస్తులు విగ్రహ దాత బయ్య సోమన్నను ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల నాయకులు అలాగే విగ్రహ దాత బయ్య సోమన్న, గౌడ కుల అధ్యక్షులు రేఖ శ్రీనివాస్, పెద్ద గౌడ్ బోడపట్ల రవి, గౌరవాధ్యక్షుడు బోడపట్ల సుధాకర్, ప్రధాన కార్యదర్శి రేఖ ఉప్పలయ్య ,ఉపాధ్యక్షుడు బోడపట్ల శ్రీనివాస్,సార కొల్ల గౌడ్, రేఖ వెంకన్న,సోమ గాని



శ్రీనివాస్,విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు రేఖ ప్రవీణ్ కుమార్,రేఖ నరేష్, సోమగాని గణేష్,రేఖ ఉప్పలయ్య,బయ్య గణేష్,రేఖ లింగస్వామి,పులుసు మల్లేష్,బోడపట్ల లింగన్న,గుండగాని క పుల్లయ్య,గుండగాని రంగనాథ్,లింగాల వెంకన్న, పులుసు మహేష్,బోడ పట్ల అశోక్,గుండగాని వీరన్న,రేఖ వెంకన్న, బుడిగ మల్సూర్, బయ్య పిచ్చయ్య,రేఖ సురేష్,తదితరులు పాల్గొన్నారు. 18

## బిసి బిడ్డ పైడాకుల అశోక్ కు ఎమ్మెల్సీ టికెట్ కేటాయించాలి

**- బిసి రిజర్వేషన్ ఆధారంగా బిసి కోటా ఎమ్మెల్సీ టికెట్ ఇవ్వాలి**

**- కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీతో నిలబడి ములుగు జిల్లాలో పార్టీ జెండా ఎగురవేయడానికి ఎంతో కృషి చేశారు**

**- అసెంబ్లీ ఎన్నికల్లో సీతక్క గెలుపుకు కృషి చేసిన ప్రముఖ వ్యక్తి పైడాకుల అశోక్**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):**



బిసి సామాజిక వర్గం నుండి కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ కు బిసి సామాజిక వర్గం కోటా కింద ఎమ్మెల్సీ ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ ములుగు నాయకులు కార్యకర్తలు కోరుతున్నారు. ఒక సామాజిక కార్యకర్తగా తన ప్రస్థానం సాగించి కాంగ్రెస్ పార్టీ సామాన్య కార్యకర్తగా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ.. అంచెలంచెలుగా ఎదిగిన అశోక్ కు ఎమ్మెల్సీ ఇస్తే కాంగ్రెస్ పార్టీకి అదనపు బలం చేకూరుతుందని ములుగు ప్రజలు అనుకుంటున్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి ఎవరు ముందుకు రాకపోతే పైడా కుల అశోక్ వచ్చి నిలబడి అందరికీ అండగా ఉండి ఆర్థికంగా నష్టపోయారు. కాబట్టి కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో అండగా నిలబడిన వ్యక్తికి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ టికెట్ ఇచ్చి ఆదుకోవాలని కోరుతున్నారు. ములుగు జిల్లాలో ఇప్పటికే మంత్రి సీతక్క వల్ల అభివృద్ధి పనులు వేగవంతం అయ్యాయని,అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే ములుగు జిల్లా అభివృద్ధికి బాటలు వేసిన ఘనత మంత్రి సీతక్కదేనని. అలాగే పైడాకుల అశోక్ కూడా ములుగు జిల్లాలో ప్రతి ఇంటికి వెళ్లి,కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలబడుతూ..కరోనా ఆపత్కాల సమయంలో కూడా ప్రతి ఇంటికి,ప్రతి గుడానికి,ప్రతి తండాకు వెళ్లి కరోనా వైరస్ గురించి అవగాహన కల్పించి పేదల గుండెల్లో అభిమానాన్ని సంపాదించుకున్నారు. ఎప్పటికప్పుడు కాంగ్రెస్ పార్టీని,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటికిరెప్పలా కాపాడుకుం టూ..అనుక్షణ ప్రజల పక్షాన నిలబడి కాంగ్రెస్ పార్టీని ములుగు గడ్డమీద నిలబెట్టడంలో తన వంతు పాత్ర పోషించాడు .కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం కూడా పార్టీ కోసం కష్టపడిన వారికే పదవులు దక్కుతాయని చెప్తుంది. ఈ సారి ఖచ్చితంగా పైడాకుల అశోక్ కు కాంగ్రెస్ పార్టీ అధి ష్ఠానం బిసి కోటా కింద ఎమ్మెల్సీ టికెట్ ఇవ్వాలని ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు కోరుతున్నారు .కష్టపడ్డ వారికే పదవులు అంటే.. పైడాకుల అశోక్ పార్టీ కోసం కష్టప డ్డారు. కనుక పైడాకుల అశోక్ కే ఎమ్మెల్సీ టికెట్ రావాలని ములుగు ప్రజలు కోరుతున్నారు. 35

## ఎంజీఎం హైస్కూల్లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు




**గణపురం ఫిబ్రవరి 28(ప్రజాజ్యోతి):**
గణపురం మండలం చెల్పూర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఎంజీఎం హై స్కూల్ నందు భారతదేశ ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్త సర్ సి. వి. రామన్ కనుగొన్న రామన్ ఎఫెక్ట్ ఆవిష్కరణ రోజు అయిన ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.అందులో భాగంగా పాఠశాల యాజమాన్యం విద్యార్థిని ,విద్యార్థులచేత సైన్స్ ఫెయిర్ నిర్వహించింది. ఇదివరకు రాష్ట్రస్థాయిలో ఎంపికైన ఎగ్జిబిట్ తో సహా నూతన పోకడలు కలిగిన వివిధ రకాల సైన్స్ ఎగ్జిబిట్లు, సైన్స్ నాటికలు, సైన్స్ సంతలు ,వివిధ రకాల నృత్య ప్రదర్శనలు నిర్వహించి ఆద్యంతం పాఠశాల ఆవరణలో సర్వాంగ సుందరంగా సైన్స్ విశిష్టతను తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ నేటి ప్రస్తుత పరిస్థితుల్లో మనిషికి, సైన్స్ కు అవినాభావ సంబంధం ఉందని ప్రతి విద్యార్థి శాస్త్ర సాంకేతిక విషయాలపట్ల సద్భావన కలిగి ఉండి సమాజానికి ఉపయోగపడే సమస్యల సాధనను సైన్స్ పరిజ్ఞానంతో ఆవిష్కరించి కొత్త ఒరవడిని సృష్టించి గొప్ప శాస్త్రవేత్తలు కావాలని భారత దేశ ఔన్నత్యాన్ని నలుమూలలా తెలియజేయాలని అందుకు పాఠశాల నుండే బీజం పడాలని ,సైన్స్ పట్ల మక్కువ పెంచుకొని ఉన్నత విలువలు పెంపొందించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి , గ్యాదంగి రమాదేవి ,సిలువేరు శ్రీనివాస్ ప్రిన్సిపల్ మధుకర్, మరియు సీనియర్ సైన్స్ ఉపాధ్యాయులు చిర్ర యాకేష్, రజని ,కావ్య, శ్రీవిద్య మరియు ఇతర ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రులు పాల్గొన్నారు. 29

# డిస్నీల్యాండ్ లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం




**దామెర, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి):** డిస్నీల్యాండ్ లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించారు. శుక్రవారం దామెర మండలం ఒగ్లాపూర్ లోని డిస్నీల్యాండ్ ఇ-టెక్నో ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకున్నారు. సైన్స్ డే ను పురస్కరించుకొని పాఠశాలలో సైన్స్ ఫెయిర్ ను పాఠశాల సైన్స్ ఉపాధ్యాయ బృందం ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా 249 సైన్స్ ఎగ్జిబిట్లను ఏర్పాటు చేశారు. విద్యార్థులు తోటి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు విద్యార్థుల తల్లిదండ్రులకు వారు చేసిన ఎగ్జిబిట్ ల గురించి ఎంతో చక్కగా వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో దయ్యాల మల్లయ్య చీఫ్ అడ్వైజర్ మాట్లాడుతూ.. విద్యార్థులలో ఉన్న ప్రతిభను వెలికి తీయటానికి, సైన్స్ అభివృద్ధికి ఇలాంటి సైన్స్ ఫెయిర్లు ఎంతో దోహదపడతాయని విద్యార్థుల భవిష్యత్తుకు పునాదులు వేస్తాయని అన్నారు. ముఖ్య సలహాదారులు దయ్యాల సదయ్య మాట్లాడుతూ.. సివి రామన్ భౌతిక శాస్త్రానికి కాంతి పుంజమైన రామన్ ఎఫెక్ట్ను కనుగొనడం మన భారతదేశానికి ఎంతో గర్వ కారణమని తెలిపారు. ఫిబ్రవరి 28వ రోజున రామన్ ఎఫెక్ట్ను కనుగొన్నాడని, 1930వ సంవత్సరంలో నోబెల్ బహుమతి లభించిందని మన భారత ప్రభుత్వం 1986 నుండి జాతీయ సైన్స్ డే ను జరుపుతున్నదని విద్యార్థులు ప్రతిదీ పరిశీలన చేస్తూ చూడాలని, శాస్త్రవేత్తలుగా ఎదగాలని కొనియాడారు. బాలుగు లక్ష్మీనివాసం ముఖ్య సలహాదారులు మాట్లాడుతూ.. భవిష్యత్తులో సైన్స్ కు సంబంధించిన కోర్సులను విద్యార్థులు చదివి గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదిగి మన భారతదేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈనాటి సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు బాలుగు శోభారాణి, దయ్యాల రాకేష్ భాను మరియు దయ్యాల దినేష్ చందర్ పాల్గొని విద్యార్థుల కృషిని మరి అందుకు సహకరించిన గైడ్ టీచర్లను ప్రశంసించారు. సైన్స్ ఉపాధ్యాయులు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను నిర్ణయించనైనది. విజేతలుగా గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించి అభినందించారు. ఎంతో అట్టహాసంగా ఈనాటి సైన్స్ ఫెయిర్ విజయవంతం కావటానికి కృషి చేసిన సైన్స్ ఉపాధ్యాయులు ఎస్. శివాజీ, సి. హెచ్. ప్రసాద్, సి. హెచ్. మధు, ఎం. రాజిరెడ్డి, ఎం. సురేష్ బాబు, ఎం. రవి కుమార్, జయలక్ష్మి, ఎన్. భవ్య, అర్షియా ను పాఠశాల యాజమాన్యం ప్రశంసించింది. ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. 57

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీ పట్టివేత

**రఘునాథపల్లి, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి)**

శుక్రవారం ఉదయం కోమల టోల్గేట్ వద్దనున్న పోలీస్ చెక్పోస్ట్ వారు %ూ 05 బవ% 4777 లారీలో ఎలికేశ్వరం, బొమ్మ పూర్ ఇసుక క్వారీ నుండి మెట్పల్లి జగిత్యాలకు ట్రాన్స్పోర్ట్ చేస్తామని, అటువైపు తీసుకెళ్లకుండా అనుమతి లేకుండా హైదరాబాదుకు తీసుకొని వెళుతుండగా పట్టుకొని లారీ డ్రైవర్ వివరాలు తెలుసుకొనగా బద్దం సంజీవరెడ్డి తండ్రి పేరు పద్మా రెడ్డి వయసు 50 సంవత్సరాలు కులం రెడ్డి వృత్తి డ్రైవర్ నివాసము బొంబాయి పల్లి, యాదాద్రి భువనగిరి గారిని మైనింగ్ మైనింగ్ అధికారుల వద్ద ప్రొడ్యూస్ చేయగా లారీకి 50 వేల జరిమానా విధించినారు అనుమతులు సరిగా లేని ఇసుక మరియు మట్టి అక్రమ రవాణా దారులపై కఠిన చర్యలు తప్పవని ఎస్సై నరేష్ యాదవ్ తెలిపారు25

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి,

**శాయంపేట ఫిబ్రవరి 28 ప్రజా జ్యోతి :** సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని శాయంపేట ఎస్బిఐ మేనేజర్ రాజేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బాలికల కళాశాల లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్బిఐ మేనేజర్ రాజేష్ పాల్గొని మాట్లాడారు. విద్యార్థి దశ నుండే ఆర్థిక క్రమశిక్షణ చాలా ముఖ్యమని ఈ ఆర్థిక క్రమశిక్షణ రేపటి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తుందని అన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ బ్యాంకు ఖాతాను తీసుకొని పొదుపు చేయాలని, ఇప్పుడు చేస్తున్న ఈ పొదుపే మీ యొక్క భవిష్యత్తు అవసరాల కోసం చాలా ఉపయోగపడుతుం దని ఎవరి దగ్గర చేయి చాపాల్సిన పని ఉండదు అని అన్నారు. అదేవిధంగా ప్రస్తుత సమాజంలో ఆర్థిక నేరాలు విపరీతంగా పెరిగిపోతున్నా యి వాటి నుండి తస్మాత్ జాగ్రత్త అని విద్యార్థులకు తెలియ జేశారు, ముఖ్యంగా అపరిచిత వ్యక్తులు పంపించిన లింక్స్ గాని ఓటీపీలు గాని ఎవరికి షేర్ చేయవద్దని అన్నారు. ఒకవేళ తెలియక సైబర్ నేరాల వలలో పడినట్లయితే వెంటనే గుర్తించి బ్యాంకును గాని పోలీసులను గాని సంప్రదించి ఫిర్యాదు చేయాలని తద్వారా మీకు సహాయం చేయడానికి వీలుగా ఉంటుందని తెలియజేశారు. అదేవిధంగా హాస్టల్లో సైన్స్ వేర్ నిర్వహించడం జరిగింది,



విద్యార్థుల యొక్క ప్రతిభను చూసి విద్యార్థులను అభినందించడం జరిగింది. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు చాలా అదృష్టవంతులని ఈ విద్యా సంస్థలలో చదివే విద్యార్థులే అన్ని రంగాల్లో రాణిస్తారని తెలియజేశారు. నేను కూడా గురుకుల పాఠశాలలోనే చదివి ఈరోజు బ్రాంచ్ మేనేజర్ గా ఉన్నానన్నారు. ఈ పాఠశాలలో చదువుకున్నందుకు నేను చాలా గర్వంగా ఫీల్ అవుతు న్నానని అదేవిధంగా మీరందరూ కూడా ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థు లకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రజినీ మరియు సిబ్బంది, మరియు ప్రభుత్వ బాలుర పాఠశాల ఉపాధ్యాయులు, మరియు విడ్స్ స్వచ్ఛంద సంస్థ కౌన్సిలర్స్ మారపెల్లి క్రాంతికుమార్, విజయ్, ప్రసాద్ పాల్గొన్నారు. 55

## మహిళలు, బాలికల సంక్షేమానికి అందరం కలసి పనిచేయాలి..



**ఆత్మకూరు, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి):** మహిళలు, బాలికల సంక్షేమానికి అందరం కలసి పనిచేయాలని హన్మకొండ జిల్లా స్త్రీ, శిశు, వికలాంగుల మరియు వృద్దుల సంక్షేమశాఖాధికారి జయంతి అన్నారు. శుక్రవారం సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో హన్మకొండ జిల్లా ఆత్మకూరు మండలం లో ఏర్పాటు చేసిన అంగన్వాడీ టీచర్ల కు లింగాధారిత హింస నివారణ, పరిష్కరించడం పై శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా పాల్గోని మాట్లాడారు. నిత్యం మహిళలు కుటుంబం లోని అందరి శ్రేయస్సు కోసం ఆలోచిస్తారని, భాద్యతలు, పనులతో కష్టపడతారని గుర్తు చేసారు. మరి అలాంటి మహిళలు తమ నైపుణ్యాలు, విద్య మీద దృష్టిపెట్టాలని సూచించారు. తప్పనిసరిగా వ్యక్తిగతం, సామాజిక, ఆర్థిక, అభివృద్ధి సాధించాలని అన్నారు. గ్రామాలలో మహిళ లు సమస్య లను కూడా ఎదుర్కొనే విధంగా ఉండాలని, మీరు కమిటీ ల ద్వారా వారికి సహాయ సహకారాలు అందించాలని అన్నారు. సమస్య లలో ఉన్న మహిళలకు అండగా చట్టాలు,ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థ లు ఉన్నాయని వాటిని ఉపయోగించు కోవాలని అన్నారు. మహిళ లపై హింస సమాజం లో, కుటుంబం లో, పనిచేసే చోట జరుగుతున్నప్పటికీ మహిళలు మౌనం గా భరిస్తున్నారని అన్నారు. సమస్య లలో, హింసకు గురైన మహిళలకు మనం ఉన్నామనే ధైర్యం ఇవ్వాలని అన్నారు. సమాజం లో మహిళపై హింసను సహించకుండా ఎదిరించినప్పుడే హింస ను నివారించవచ్చు అని అన్నారు. సర్వోదయ సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ కవిరాజ్ మాట్లాడుతూ మహిళలకు సహకరించే వ్యవస్థలపై అవగాహన ఉన్నప్పుడే పరిష్కారం సాధ్యం అని అన్నారు. న్యాయ పరం గా చట్టాలు, అత్యవసర పరిస్థితులలో రక్షణ, ఆశ్రయం కల్పించే వ్యవస్థ లు ఉన్నాయని వీటి ఆధారం తో మహిళలు మంచి భవిష్యత్ ఏర్పర్చు కోవాలని అన్నారు. సీడీపీఓ స్వాతి మాట్లాడుతూ.. అంగన్వాడీ పరిధి లోని ప్రతి కుటుంబం లో ఆరోగ్యం, పోషక ఆహార సమస్యల తో పాటు లింగాధారిత సమస్యల ను గుర్తించాలని కోరారు. సమన్వయకర్త అడ్వకేట్ సత్య మాట్లాడుతూ.. సర్వోదయ సంస్థ స్త్రీ శిశు అభివృద్ధి సంస్థ సహకారం తో హనంకొండ జిల్లాలో సఖి కేంద్రం ను నిర్వహిస్తు భాధిత మహిళలకు అండగా నిలుస్తోంది అని, గ్రామస్తాయి లో ప్రజలకు లింగాధారిత హింస పై అవగాహనా కల్పించి, సహకార వ్యవస్థ లను తెలియజేసి హింసా రహిత సమాజ ఏర్పాటు కు కృషి చేస్తున్నామని అన్నారు. మహిళా చట్టాలు, ఉచిత న్యాయ సహాయం వివరించారు. ఈ కార్యక్రమం లో పోషణ అభ్యాన్ కో ఆర్డినేటర్ సుమలత, పరకాల ఐసీడీస్ ప్రాజెక్ట్ ఏసీడీపీఓ భాగ్యలక్ష్మి, సూపర్ వైజర్స్ పద్మావతి, రాణి, నసీమ, ఉమ, సర్వోదయ సంస్థ నుండి ఇందిర, రవీందర్, శ్రీలత ఆత్మకూరు, దామెర అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు. 52



## సెవెన్ రా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎగ్జామ్ ప్యాడ్ ల పంపిణీ



**కొడకండ్ల / జనగామ, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి) :**

సెవెన్ రా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మోడల్ స్కూల్ లలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు శుక్రవారం పరీక్ష ప్యాడ్ లను పంపిణీ చేశారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర రూరల్ డెవలప్మెంట్ స్టేట్ డైరెక్టర్ అందే యాకన్న, ఫౌండేషన్ చైర్మన్ తిప్పారపు కీర్తి కుమార్, ఫౌండేషన్ సభ్యులు అందే రవికుమార్, సీనియర్ జర్నలిస్ట్ మనోహర్ లు హాజరై విద్యార్థిని, విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి అంటే మరి భవిష్యత్తులో మొదటి మెట్టు లాంటిదని పదవ తరగతి పరీక్షలు కష్టపడి చదివి మంచిగా రాసి స్కూలుకు తల్లిదండ్రులకు ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఇప్పటికే మౌలిక వసతుల కోసం సహకరించామని, ఇంకే అవసరం ఉన్నా పాఠశాల కోసం ముందు ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాల హెచ్ఎం గ్రేస్ ఖజియా రాణి, మోడల్ స్కూల్ ఇన్చార్జి ప్రిన్సిపాల్ దశరథ, పాలకుర్తి దేవస్థానం మాజీ డైరెక్టర్ అందే వెంకన్న, అందే సోమయ్య, అందే వెంకన్న, అందే యాకయ్య, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు. 41

## వేయిస్థంబాల గుడిని సందర్శించిన యూఎస్ కాన్సులేట్ జనరల్



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: ఫిబ్రవరి 28, ప్రజా జ్యోతి.**

హనుమకొండలోని చారిత్రక వేయిస్తంబాల గుడిని హైదరాబాద్ లోని యూఎస్ కాన్సులేట్ జనరల్ జెన్నీఫర్ లార్సన్ శుక్రవారం సందర్శించారు. ఆలయ సందర్శనకు వచ్చిన యూఎస్ కాన్సులేట్ జనరల్ జెన్నీఫర్ లార్సన్ కు ఆలయ అర్చకులు, అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. ఆలయంలో రుద్రేశ్వర స్వామికి అభిషేకం నిర్వహించారు. అర్చకులు ఆశీర్వాచనాలు అందజేశారు. అనంతరం ఆలయ అర్చకులు పూలమాల, శాలువలతో యూఎస్ కాన్సులేట్ జనరల్ జెన్నీఫర్ లార్సన్ ను ఘనంగా సత్కరించారు. అదేవిధంగా ఫోర్ట్ వరంగల్ ను సందర్శించారు. యూఎస్ కాన్సుల్ జనరల్ వెంట పర్యాటక శాఖ జిల్లా అధికారి శివాజీ, అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ కుసుమ సూర్యకిరణ్, హనుమకొండ తహసీల్దార్ శ్రీపాల్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు. 00

## వాణి విద్యానికేతన్ పాఠశాలలో సైన్స్ ఫెయిర్

### -ముఖ్యఅతిథిగా పాల్గొన్న 32వ డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మరవి

**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి):**

నగరంలోని 32వ డివిజన్ పరిధి వాణి విద్యానికేతన్ పాఠశాలలో సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక కార్పొరేటర్ పల్లం పద్మ రవి హాజరై రిబ్బన్ కట్ చేసి సైన్స్ ఫెయిర్ ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు చేసిన ప్రయోగాలను ప్రత్యక్షంగా చూసి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నూతన విద్యా విధానం పేరట విద్యార్థులకు సైన్స్ ను గూర్చి చెప్పకుండా మూఢవిశ్వాసాలను పెంపొందించేగా ఉందని అన్నారు. విద్యార్థులు రానున్న రోజులలో టెక్నాలజీ కి అనుగుణంగా విద్యతో పాటు ప్రయోగాలపై కూడా దృష్టి పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సామల సుధాకర్, స్వరూప, భూపాల్ రావు మరియు పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. 50

## కార్యకర్తల కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుంది..

**- మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు..**



**దామెర, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి):**
కార్యకర్తల కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మన్నెం ప్రకాష్ రెడ్డి తెలిపారు. శుక్రవారం పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు దామెర మండలంలోని సింగరాజుపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ కోసనం సత్య నారాయణ కూతురు కీ. శే. కోసనం దీపిక ఇటీవల అకాల మరణం చెందగా శుక్రవారం వారి యొక్క దశదిన కార్యక్రమం లో దామెర మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. వారి యొక్క కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం నింపడం జరిగింది. కార్యక్రమానికి మండల పార్టీ అధ్యక్షులు మన్నెం ప్రకాష్‌రెడ్డి, పోలేపాక శ్రీనివాస్, శ్రీధర్ రెడ్డి, సదిరం పోచయ్య, దూరిశెట్టి బిక్షపతి, జక్కుల రవీందర్, పంచగిరి రాజు, నల్ల సుధాకర్, గ్రామ కమిటీ అధ్యక్షులు పోషిని మహేందర్, కాసెట్టి రాజు, శ్రీనాథ్, జెల్ల ప్రవీణ్, ల్యాదేళ్ల గ్రామ కమిటీ అధ్యక్షులు జక్కుల కుమార్, ఆకునూరి రమేష్, మాదాసి వెంకన్న, రమేష్, కచ్చకాయల రవీందర్ తదితరులు పాల్గొన్నారు. 54

## గ్రామాల్లో ప్రజా ప్రభుత్వ పథకాలు విస్తృతంగా ప్రచారం చేయాలి



**ఆత్మకూరు, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి):**
గ్రామాల్లో ప్రజా ప్రభుత్వ పథకాలు విస్తృతంగా ప్రచారం చేయాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కమలాపురం రమేష్ తెలిపారు. శుక్రవారం పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో కటాక్షపూర్, హౌస్ బుజుర్గ్, నీరుకుళ్ల, పెంచికల పేట గ్రామాలలోని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రభుత్వం 6 గ్యారంటీల అమలు చేసినటువంటి అభివృద్ధి పనుల గురించి, కావలసిన పనుల గురించి మరియు ఎస్సీ వర్గీకరణ, బీసీ కుల గణన చేసినందుకు ఆ గ్రామ ప్రజలు ప్రజా పాలన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగిందిో మండల అధ్యక్షులు కమలాపురం రమేష్, గూడెప్పాడు ఏఎంసి చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికిరాల వాసు, మండల సమన్వయ కమిటీ సభ్యులు పర్వతగిరి రాజు, కంచె రవి కుమార్, అంబటి రాజస్వామి, బోరిగం స్వామి, ఎంకతాళ్ళ రవీందర్, రేవూరి జయపాల్ రెడ్డి, ముద్దం సాంబయ్య, ఎండి గఫూర్, మార్క రజినికర్, ఉడుత మహేందర్, హర్షం వరుణ్ గాంధీ, ఏరుకొండ రవీందర్ గౌడ్ పాల్గొన్నారు. 53

## యువత వ్యాపార రంగంలో రాణించాలి

**- జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు**

**మరిపెడ, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి)**
యువత వ్యాపార రంగంలో రాణించాలని దాంట్లో వస్తున్న లాభాల నష్టాలను ఎదుర్కొని నిలబడాలనిమహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ పట్టణ కేంద్రంలోని స్థానిక రాజీవ్ గాంధీ సెంటర్లో శాంతి ఐరన్ %ఁ% హార్డ్వేర్ షాపును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు గురి కాకుండా స్వతంత్రంగా ఆర్థికంగా అభివృద్ధి కావడానికి వ్యాపార రంగంలో మంచి లాభాలు వస్తాయన్నారు. రానున్న కాలమంతా ఆర్థిక అసమానతలు ఉంటాయి కానీ వాటిని ధైర్యంతో ఎదుర్కోవాలని సూచించారు. అనవసరంగా అప్పులు పెట్టి ఆర్థిక ఇబ్బందులకు గురికావద్దని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య, మండల అధ్యక్షులు ధరావత్ వెంకన్న, బానోత్ మల్సూర్, అలవాల ఉపేందర్, బుష్పాక ముత్తయ్య, వలస కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు బొడ్డు వెంకన్న, ప్రోపరేటర్లు బానోత్ శాంతి మల్సూర్, యాకూబ్, వసంత్, వారి కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు. బి ఆర్ ఎస్ నాయకులు అజ్మీర హరినాయక్, జరుపుల కాల్ నాయక్, మామిడాల మునేష్, తదితరులు ఉన్నారు. 20

## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలి,

**- ఎమ్మార్వోకి వినతి పత్రం,**

**శాయంపేట ఫిబ్రవరి 28 ప్రజా జ్యోతి :**
కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయాలని ఎం సి పి ఐ యు తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు పార్టీ నాయకులు శుక్రవారం ఎమ్మార్వో సత్యనారాయణకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎం సి పి ఐ యు పార్టీ జిల్లాసహాయ కార్యదర్శి నీల రవిందర్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలు తెలంగాణ ప్రజలను నిర్బంధ విధానాలతో స్వేచ్ఛ స్వాతంత్రాలను హరించి ప్రశ్నించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేసే స్వేచ్ఛ వాతావరణం లేకుండా చేసిన బి ఆర్ ఎస్ పార్టీని రాష్ట్ర ప్రజలు ఓడించి ఉన్న ఆశలతో మీకు ఓటు వేసి అధికారం ఇచ్చారు. ప్రజలు చేసిన త్యాగం కేసిఆర్ రాష్ట్ర ఖజానాను దివాలా తీయించి మిగులు బడ్జెట్గా ఉన్న రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని మీకు అనేక సభల్లో చెబుతూనే దివాలా తీసిన రాష్ట్ర బడ్జెట్ను దృష్టిలో పెట్టుకోకుండా ప్రజలకు అరచేతుల వైకుంఠ చూపించి ఆరు గ్యారెంటీ లతో పాటు 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారన్నారు. అధికారంలోకి వచ్చిన మరుక్షణం నుంచి బిఆర్ఎస్ అప్పులపై చేస్తున్న ప్రచారం కన్నా చేసిన ఎన్నికల ఆరు గ్యారెంటీ ల అమలుపై దృష్టి పెట్టడంలో వైఫల్యం చెందారు అన్నారు. ఈ అవకాశం కోసం కాచుకొని ఉన్న ఫాసిస్ట్ బిజెపి నియంతృత్వ అవినీతి బిఆర్ఎస్ లు తిరిగి ప్రజలను మోసం చేయడానికి చేస్తున్న ప్రచారానికి మీ పాలన వైఫల్యమైన కారణం అవుతున్నదని.
ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలని వీటి అమలుకు కావలసిన నిధులను ఈ బడ్జెట్ సమావేశాల్లో కేటాయించి హామీల అమలకు కావలసిన నిధుల సేకరణకు 100 కోట్ల ఆస్తి పైబడి ఉన్న వారందరికీ ప్రజా సంక్షేమ టాక్సిని అమలు చేయాలన్నారు. బడ్జెట్లో విద్య, వైద్య, మహిళ, యువజన సంక్షేమ రంగాలకు 40 శాతం నిధులు కేటాయించిగత ప్రభుత్వాలు ఇచ్చిన అసైన్డ్ భూములలో ఉన్న పేద ప్రజలకు చట్టబద్ధత కల్పించి పట్టాలు ఇవ్వాలి వారందరికీ ప్రభుత్వ పథకాలన్నీ వర్తింప జేయాలన్నారు. ప్రభుత్వ భూము లను చట్టంలో ఉన్న వసుగులు ఆసరాగా చేసుకుని రెవెన్యూ అధికారులతో కలిసి అక్రమంగా చేసుకున్న పట్టాలను రద్దుచేసి పేద ప్రజలకు పంపిణీ చేయాలనిఎన్నోఏళు ‿గా ప్రభుత్వ భూముల్లో నివాసాలు ఏర్పాటు చేసుకున్న పేద ప్రజలకు ఇళ్ల పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం మంజూరు చేయాలన్నారు.




మిర్చి రైతం గానికి రాష్ట్ర ప్రభుత్వం గిట్టుబాటు ధరతో బోనస్ ప్రకటించి కొనుగోలు చేసి మిర్చి రైతాంగాన్ని పసుపు రైతాంగాన్ని ఆదుకోవాలని జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలను 6 నెలల్లో పూర్తి చేయాల్ని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 4000 రూపాయల నిరుద్యోగ భృతి ఇవ్వాలని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ ఎస్టీ మైనార్టీ అగ్రవర్ణ పేద ప్రజల జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్ కల్పించి ఎన్నికలు నిర్వహించాలని.
శాసనసభ చట్ట సభల్లో బీసీలకు బిసి జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్ కల్పించే తీర్మానం ఆమోదించి కేంద్ర ప్రభుత్వంపై వొత్తిడి తేవాలన్నారు.
విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న జాతీయ విద్యా విధానాన్ని రాష్ట్రంలో అమలు చేయమని అసెంబ్లీలో తీర్మానించాలి రానున్న బడ్జెట్ సమావేశాల్లో విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించాలి ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలి ప్రభుత్వ విద్యను ప్రోత్సహించాలి ప్రైవేట్ విద్యా రంగాన్ని రద్దు చేయుటకుచర్యలు తీసుకోవాలికేంద్ర బడ్జెట్లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై రాష్ట్ర వ్యాప్తంగా ఒత్తిడి పెంచే విధంగా ప్రభుత్వం కార్యాచరణ ప్రకటించి ఢిల్లీకి అఖిలపక్ష పార్టీల బృందాన్ని తీసుకుపోవాలన్నారు. ఈ కార్యక్రమ ంలో మండల నాయకులు పెంట తిరుపతి, పెద్దిరెడ్డి మహేందర్ రెడ్డి, చిలుకల రాజన్న, వీరగాని రంజిత్ అంబాల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు. 61

## ఆరు గ్యారంటీల అమలును ప్రజలకు వివరించాలి

**- స్థానిక పోరుకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలి**

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మన్నెం ప్రకాష్‌రెడ్డి**

**దామెర, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి):**
ఆరు గ్యారంటీల అమలును ప్రజలకు వివరించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మన్నెం ప్రకాష్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం మండల పార్టీ అధ్యక్షులు మన్నెం ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. సీతారాంపురం, దుర్గంపేట గ్రామాలలో సమావేశం నిర్వహించారు. నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన పాలన ప్రభుత్వం 6 గ్యారంటీల అమలు చేసినటువంటి అభివృద్ధి పనుల గురించి, గ్రామాల్లో కావలసిన పనుల గురించి మరియు ఎస్సీ వర్గీకరణ బీసీ కులగనన చేసినందుకు ఆ గ్రామ ప్రజలు ప్రజా పాలన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. స్థానిక పోరుకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పోలేపాక శ్రీనివాస్, జిల్లా నాయకులు గుడిపాటి శ్రీధర్ రెడ్డి, సదిరం పోచయ్య, జక్కుల రవీందర్, దూరిశెట్టి బిక్షపతి, కూనమళ్ళ రవీందర్, మండల యూత్ అధ్యక్షులు నల్ల సుధాకర్, సీతారాంపురం గ్రామం బొమ్మినేని మల్లారెడ్డి, బాబు, అనిల్, రాజు యాదవ్, మాజీ ఉపసర్పంచ్ కావట్టి రవి, తుత్తూరు ముత్తయ్య, దుర్గం పేట గ్రామం గ్రామ దాసి శ్రీకాంత్, లింగారెడ్డి, ఆవల రవీందర్, నర్సిరెడ్డి, ముత్యాల జగన్, గజ్జల కరుణాకర్, కూనమల్ల దశరథం, ప్రకాష్, ముద్ర కోల బిక్షపతి, సలేంద్ర పృద్వి, గడ్డం సదానందం, శిల్లా ఎల్లా స్వామి, రామదాస్, ముదురుకోల పాష, రవి, శ్రీను ఎండి చోటా మియా, పెద్ద రాజు తదితరులు పాల్గొన్నారు. 56



## ఒకటో వార్డు సమస్యలను పరిష్కరించాలి

**-మున్సిపల్ కమిషనర్ ను కలసిన మాజీ కౌన్సిలర్ మడికొండ సంపత్.**



**పరకాల, ఫిబ్రవరి 28, ప్రజా జ్యోతి.**
పరకాల మున్సిపాలిటీ కమిషనర్ ను కలిసి ఒకటో వార్డులో పేరుకు పోయిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని మాజీ ఒకటో వార్డు కౌన్సిలర్ మడికొండ. సంపత్ కుమార్ కోరారు. ఆయన మాట్లాడుతూ వార్డులోని బోరింగులు రిపేర్ చేపించాలని, ఇంటింటికి స్వచ్ఛ ఆటోల ద్వారా చెత్త సేకరించాలని, డ్రైనేజీలు ఎప్పటికప్పుడు తీపించాలని, దుర్వాసన రాకుండా బ్లీచింగ్ చల్లించాలని, రోడ్లు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, నల్లాల ద్వారా ప్రతిరోజు ఇంటింటికి సక్రమంగా నీళ్లు అందేలా చూడాలని, కుక్కల ఏరివేత కార్యక్రమం చేపట్టాలని, శానిటేషన్ పనులు సక్రమంగా జరిగేలా చూడాలని, వార్డు, పట్టణం శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఆరోగ్యకరమైన వాతావరణంలో వార్డు, పట్టణ ప్రజలు జీవించేలా చూడాలని కోరారు. 68

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు



**వెంకటాపురం, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి) :**
ములుగు జిల్లా వెంకటాపురం మండలం స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీవివి సత్యనారాయణ మాట్లాడుతూ..విద్యార్థులకు విజ్ఞాన శాస్త్రం యొక్క ఆవశ్యకతను తెలియజేస్తూ ప్రతి విద్యార్థి విజ్ఞాన శాస్త్రం మూలాలను అధ్యయనం చేసినట్లయితే మన జీవితాన్ని ఎలా మార్చుకోవాలో దాని ద్వారా దైనందిన జీవితంలో సమస్యలకు పరిష్కార మార్గాలు ఎలా కనుగొనవచ్చునో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి శ్రీనివాస్, బి జయరామ్, సుజాత, గంగ, శేష నరసింహారావు, శోభన్, వంశి తదిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు. 17

## కెన్యాలో పర్యటించిన ముల్కనూర్ సొసైటీ అధ్యక్షులు అలిగిరెడ్డి

**-ముల్కనూర్ సొసైటీ డెవలప్మెంట్ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్**




**భీమదేవరపల్లి ఫిబ్రవరి 28(ప్రజాజ్యోతి):** వినూత్న వ్యవసాయ పద్ధతుల పరిశీలనకై కెన్యాలో పర్యటించిన ముల్కనూర్ సొసైటీ అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి. అండర్స్టాండింగ్ ది కెన్యా మోడల్ ఆఫ్ కో – ఆపరేటివ్స్ అండ్ అగ్రికల్చరల్ సిస్టమ్స్ స్టడీ విజిట్ కొరకు ములకలూరు సొసైటీ అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి కెన్యాలోని మొంబాసా నగరంలో పర్యటించారు. ఈ సమావేశం ఫిబ్రవరి 24 నుండి 28 వరకు నిర్వహించబడుతుంది. ఈ సమావేశంలో నేడాక్ ప్రతినిధులు, సభ్యులు పాల్గొని సహకారాన్ని పెంపొందించుకోవడానికి, జ్ఞానాన్ని పంచుకోవడానికి సహకార రంగంలో ప్రతిభావంతమైన బుద్ధిని ప్రోత్సహించడానికి సమావేశం అయినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ముల్కనూర్ సహకార సంఘ అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి సంఘ కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. స్టడీ టూర్ లో భాగంగా "అండర్ స్టాండింగ్ ది కెన్యా మోడల్ ఆఫ్ కో– ఆపరేటివ్ అండ్ అగ్రికల్చరల్ సిస్టమ్స్" అంశంపై కెన్యాలో విజయవంతమైన సహకార సంఘాలు క్రెడిట్ సహకార సంఘాల చేత నిర్వహించబడుతున్న వినూత్న వ్యూహాలు సభ్యుల ఓటింగ్ తో కీలక నిర్ణయాలు తీసుకునే ప్రక్రియలను పరిశీలించారు. ఈ సమావేశంలో ఎన్సీడీసీ మేనేజింగ్ డైరెక్టర్ చైర్మన్ పంకజ్ కుమార్ బన్సాల్, ఇఫ్కో చైర్మన్ దిలీప్ సంఘాని పాల్గొన్నారు. 58

## టిపిసిసి విస్తృత స్థాయి సమావేశంలో కుడా చైర్మన్ ఇనగాల



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: ఫిబ్రవరి 28, (ప్రజాజ్యోతి):** పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన శుక్రవారం గాంధీ భవన్ లో విస్తృత స్థాయి సమావేశం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నూతనంగా నియమితులైన ఎఐసిసి ఇంచార్జ్ మీనాక్షీ నటరాజన్, సిఎం రేవంత్ రెడ్డి, పీఏసీ, పీఈసి సభ్యులు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, డీసీసీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, అనుబంధ సంఘాల చైర్మన్ లు, కార్పొరేషన్ చైర్మన్ లు, నియోజక వర్గాలలో పోటీ చేసిన అభ్యర్థులు, అధికార ప్రతినిధులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఆ సమావేశంలో వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు. 67

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



**రఘునాథపల్లి, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి):** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కోమల్ల లో సర్ సివి రామన్ వేడుకల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ జాన్ సుందర్ రావు గారు మాట్లాడుతూ భారతదేశ మొదటి నోబెల్ బహుమతి గ్రహీత, భౌతిక శాస్త్రవేత్త శ్రీ సివి రామన్ గారు 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్ గా పిలవబడే "కాంతి పరావర్తనం పై పరిశోధన గుర్తింపు పొందింది. బ్రిటిష్ ప్రభుత్వం వారికి సర్ అనే బిరుదు ఇచ్చారు అప్పటినుండి సర్ సివి రామన్ గా పిలవబడుతున్నారు. ఈ ఈ పరిశీలనకు గాను వారికి 1930లో ప్రపంచంలోనే అత్యున్నతమైన నోబెల్ బహుమతి లభించింది వీరి పరిశీలన రామన్ ఎఫెక్ట్ ను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న 1987వ సంవత్సరం నుండి దేశమంతటా కళాశాలలు, విద్యాలయాలు, పరిశోధన శాలలలో జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటున్నారని. వారిని ఆదర్శంగా తీసుకుని పరిశీలన జ్ఞానాన్ని పెంచుకొని పిల్లలంతా భావి భారత శాస్త్రవేత్తలుగా ఎదగాలని కోరారుఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మాధవి, సంతోష్ రెడ్డి, పుష్ప, అన్నపూర్ణ సురేష్ పాల్గొన్నారు. 12

# బీఆర్ఎస్ పార్టీనే తెలంగాణ ప్రజలకు శ్రీరామరాక్ష.

**-బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు.**



**మంగపేట, ఫిబ్రవరి 28(ప్రజాజ్యోతి):** మండలంలోని తిమ్మంపేట గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు హాజరై కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని, వారు నెరవేర్చని హామీలను ఎండగడుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు పార్టీలో సముచిత స్థానం లభిస్తుందని తెలిపారు పదేళ్ళ కాలంలో ప్రతి ఇంటికి ఏదో ఒక రూపంలో సంక్షేమ పథకాలు అందాయని అన్నారు. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలను మోసం చేస్తుందని వృద్ధులకు, వికలాంగులకు 4 వేల రూపాయిలు, 6 వేల రూపాయిలు ఇస్తామని చెప్పి మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అని ఎద్దేవ చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తూ కాలయాపన చేస్తుంది అని అన్నారు.

ఈ కార్యక్రమంలో, సొసైటీ చైర్మన్ తోట రమేష్, జిల్లా నాయకులు కాకులమర్రి ప్రదీప్ రావు, తాటి కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజు యాదవ్, సొసైటీ వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్, జిల్లా మహిళా నాయకులు కొమరం ధనలక్ష్మి, యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి బడిశ నాగ రమేష్, పార్టీ నాయకులు చిట్టీమల్ల సమ్మయ్య, చిలకమర్రి రాజేందర్, కోరం సంతోష్, చల్లగురుగుల తిరుపతి, మల్లికంటి శంకర్, చిలకమర్రి లక్ష్మయ్య, మార్పుల వెంకట్ రెడ్డి, గాదె శ్రీనివాస చారి, అయూబ్, బుట్టో, దంతనపెల్లి నరేందర్, నాగేష్, గ్రామ కమిటీ అధ్యక్షులు పండా శ్రీను, ఎగ్గడి అర్జున్, మునిగాల సాంబులు, ఉడుగుల శ్రీనివాస్ యాదవ్, పుల్లారావు, పోదెం రాంబాబు, యూత్ నాయకులు పిల్లలమర్రి వేణు, గౌని రమేష్, దుర్గం శ్రీను, దీకొండ బాబు, జాడి రాంబాబు, భూక్యా రతన్ సింగ్, చిన్నపెల్లి సమ్మయ్య, సోషల్ మీడియా వారియర్స్ బీస సాంబయ్య, పూజారి సతీష్, గుడివాడ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో సైన్స్ డే సంబరాలు



**శాయంపేట ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి):** జాతీయ విజ్ఞాన శాస్త్ర దినోత్సవం సందర్భంగా మండలంలోని మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాలలో శుక్రవారం ప్రిన్సిపాల్ రేవతి సివి రామన్ చిత్రపటానికి పూలమాలవేసి సైన్స్ డే కార్యక్రమ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులంతా ఉత్సాహంతో విజ్ఞాన శాస్త్రానికి సంబంధించిన ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సివి రామన్, రామన్ ఎఫెక్ట్ కనుగొని భారతదేశానికి సైన్స్ రంగం పట్ల విశిష్ట సేవలు అందించినందుకు గాను 1986లో జాతీయ సైన్స్ దినోత్సవం ప్రకటించిందని అన్నారు. విద్యార్థులు ఇలాంటి గొప్ప వ్యక్తులు సాధించిన విషయాలను స్ఫూర్తిగా తీసుకొని పైకి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏటీపీ సుభాష్ చంద్ర, డిడబ్ల్యు రవీందర్, సైన్స్ ఉపాధ్యాయులు మనోజ్ కుమార్, వేరోనిక శ్రీలత, స్రవంతి, కృష్ణమూర్తి, శివశంకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. 62

## నిర్దిష్ట లక్ష్యాన్ని చేరుకోకుంటే చర్యలు తప్పవు

**-బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే**

**-రెవేన్యూ వసూళ్ల పురోగతిపై సమీక్షా సమావేశం**




**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి):** పన్నుల వసూళ్లలో నిర్దిష్ట లక్ష్యాన్ని చేరుకోకుంటే చర్యలు తప్పవని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అన్నారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో రెవెన్యూ వసూళ్ల పురోగతిపై రెవెన్యూ ఇన్స్పెక్టర్(ఆర్ఐ) లతో కమిషనర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఇప్పటివరకూ జరిపిన వసూళ్ల పురోగతిని ఆర్ఐ ల వారీగా రివ్యూ నిర్వహించి మాట్లాడుతూ ఇటీవల సిడిఎంఏ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రతి వార్డు ఆఫీసర్ నుండి అదనపు కమిషనర్ వరకు సూచించిన లక్ష్యాలను చేరుకోకపోతే తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారని అన్నారు. వసూళ్ల తీరును తేలికగా తీసుకుంటే తగిన మూల్యం చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఆర్ఐ లు, సంబంధిత బిల్ కలెక్టర్లు ప్రతి రోజూ 300 గృహాలను సందర్శించాలని, ఆర్ఐ లకు ఈ ఆర్థిక సంవత్సరంలో కేటాయించిన మొత్తం లక్ష్యంపై దృష్టి సారించి వసూళ్లు జరపాలని ఆదేశించారు. రెడ్ నోటీసులు జారీ చేసిననూ పన్నులు చెల్లించని యాజమాన్యాల ప్రాపర్టీ సీజ్ చేయాలని అన్నారు. అతి తక్కువ మొత్తంలో వసూళ్లు జరుపుతున్న బిల్ కలెక్టర్లు, ఆర్ఐ లపై రెవెన్యూ ఆఫీసర్లు ప్రత్యేక దృష్టి సారించి అందుకు గల కారణాలు విశ్లేషించి వసూళ్లలో పురోగతి సాధించేలా చూడాలని అన్నారు. పన్ను చెల్లింపు దారులకు టాక్స్ చెల్లించేలా బల్క్ మెసేజ్ లు పంపించాలని ఇందులో పేమెంట్ లింక్ లు పంపి అట్టి లింక్ ఓపెన్ చేసినట్లయితే చెల్లించాల్సిన పన్ను కనిపించే వెసులుబాటుతో పాటు ఈ లింక్ ద్వారా పన్ను చెల్లించే సౌకర్యం ఉండాలని అన్నారు. నగర వ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం కల్పించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. 2024–25 ఆర్థిక సంవత్సరానికి ప్రాపర్టీ టాక్స్ వసూళ్ల లక్ష్యం 117.27 కోట్లు కాగా ఇప్పటివరకు 52.66 కోట్లు అనగా 45.25% వసూళ్లు జరిగినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, డిప్యూటీ కమిషనర్లు రవీందర్, రాజేశ్వర్ తో పాటు ఆర్ ఓ లు యూసుఫోద్దీన్, శ్రీనివాస్ మరియు ఆర్ఐ లు, తదితరులు పాల్గొన్నారు. 48

## ఏకశిల ప్రైమ్ పాఠశాలలో సైన్స్ డే వేడుకలు..



**దామెర, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి):** దామెరలోని ఏకశిల ప్రైమ్ పాఠశాలలో సైన్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఏకశిల విద్యాసంస్థల డైరెక్టర్ బేతి కొండల్ రెడ్డి పాల్గొని జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం చేసి, సివి రామన్ చిత్రపటానికి పూలమాలవే సి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ సివి రామన్ గారు రామన్ ఎఫెక్ట్ కనుగొని భారతదేశానికి సైన్స్ రంగం పట్ల విశిష్ట సేవలు అందించినందుకు గాను 1986లో జాతీయ సైన్స్ దినోత్సవంగా ప్రకటించిందని, నేటి తరం పిల్లలు కూడా అలాంటి గొప్ప వ్యక్తులు సాధించిన విజయాలను స్ఫూర్తిగా తీసుకొని మరింత ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. పాఠశాలలో పలువురు విద్యార్థులు వివిధ రకాల సైన్స్ ఎగ్జిబిట్స్ ప్రదర్శించిన విద్యార్థులను మరియు వారికి సహకారం అందించిన సైన్సు ఉపాధ్యాయులు మణికుమార్ సుకన్య సృజన్ కుమార్, ఉదయ్ ,కృష్ణంరాజు, వెన్నెల , సుమాంజలి మరియు ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ టీచర్ మౌనిక లను అభినందించారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందించి అభినందించారు. పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ మణికుమార్ స్టాఫ్ ఇన్చార్జి విజయ్ కుమార్ పాల్గొన్నారు. 60

## ప్రారంభానికి నోచుకోని పల్లె దావఖానలు



**టేకుమట్ల ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి):** టేకుమట్లమండలంలోని ప్రభుత్వం మంజూరు చేసిన పల్లెదావఖానలు నిర్మాణం పూర్తి అయిన ప్రారంభానికి నోచుకోని వైనం పట్టించుకోని పాలకులు ఇబ్బందుల్లో ప్రజలు సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు పేద గ్రామీణ ప్రజలకు వైద్య సేవలు అందించడం కోసం పల్లె దవాఖానాలు దాదాపు 20 లక్షలరూపాయలతో గరిమ్మిళ్ళపెల్లి, వెలిశాలమండల కేంద్రంలో అట్టి భవనములు పూర్తి అయినప్పటికీ నేటికీ అట్టి భవనాలను ప్రారంభించకపోవడం పాలకుల నిర్లక్ష్యం అని అన్నారు. భవనం లేక రోగులు అనేకఇబ్బం దులు పడుతున్నారని టేకుమట్లగ్రామపంచాయతీలోని ఒక గదిలో తాత్కాలిక సేవలుఅందించడం మూలంగా సిబ్బంది కూడా అనేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పల్లె దవాఖానాల ద్వారా సకాలంలో వైద్య సేవలు అందుతాయి అనుకున్న పేదప్రజల ఆశలు అడియాశలు అయ్యాయని అన్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత పాలకులు పట్టించుకోకపోవడం లేదని ఇకనైనాపాలకులు సంబంధితఅధికారులు స్పందించి పల్లెదావఖానాలను ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. 31

## వరంగల్ వాసులకు దశాబ్ద కాలం కోరిక నేరవేరింది..

**-మామునూరు ఎయిర్‌పోర్టుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్**

**మా సీఎం రేవంతన్న కష్టం... వరంగల్ జిల్లా ప్రజల అదృష్టం ఇది.**

**మంత్రి కొండా సురేఖ వెల్లడి.**



**వరంగల్ బ్యూరో, ఫిబ్రవరి 28, (ప్రజాజ్యోతి):**
వరంగల్ జిల్లాలోని మామునూరు ఎయిర్‌పోర్టుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం జిల్లా వాసులకు దశాబ్ద కాలం కోరిక నేరవేరిందని తెలంగాణ రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అభిప్రాయపడ్డారు. ఇది తమ సీఎం రేవంతన్న, ఉన్నతాధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు వరంగల్ జిల్లా ప్రజల అదృష్టమని ఆమె వ్యాఖ్యానించారు. వరంగల్ జిల్లా వాసులు గాల్లో తేలే వార్త ఇది అని పేర్కొన్నారు. ఓరుగల్లు వాసులు ఎళ్ల తరబడి ఎదురుచూస్తున్న కలను నెరవేర్చే దిశగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం వేగంగా అడుగులు వేసింది అన్నారు. మామునూరు ఎయిర్ పోర్టు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చాక మంత్రి కొండా సురేఖ శుక్రవారం మీడియాకి ఒక ప్రకటన విడుదల చేశారు. మమునూరు ఎయిర్ పోర్టు నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం హర్షణీయం అన్నారు. తమ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ అంశంపై తీవ్రంగా చేసినట్టు చెప్పారు. మామునూరు విమానాశ్రయాన్ని అతి త్వరగా అందుబాటులోకి తీసుకురానున్నట్టు ఆమె వెల్లడించారు. ఈక్రమం లోనే.. మామునూరు ఎయిర్ పోర్టుకు సంబంధించిన భూసేకరణ విషయంలో తమ ప్రాంత ప్రజలు, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున సహకారం అందించాలని చెప్పారు. మామునూరు ఎయిర్ పోర్టును అందుబాటులోకి తీసుకొచ్చేందుకు రేవంత్ ప్రభుత్వం ఎంతగానో కృషి చేసిందని కొనియాడారు. జిల్లా మంత్రిగా తాను జిల్లాకు చెందిన ఎంపీ, ఎమ్మెల్యేలు, అధికారులతో కలిసి.. మామునూరు ఎయిర్‌పోర్టు ఏర్పాటుకు సంబంధించిన భూసేకరణ నిమిత్తం స్థల పరిశీలన పలుమార్లు చేసినట్టు చెప్పారు. ఆ సందర్భంలో... గాడిపల్లి గుంటూరుపల్లి, నక్కలపల్లి గ్రామస్తులతో మంత్రి హోదాలో సమావేశమై విమానాశ్రయ ఏర్పాటుకు కావల్సిన 253 ఎకరాల భూసేకరణ నిమిత్తం రైతులతో సంప్రదింపులు జరిపినట్టు స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే వరంగల్ జిల్లా మొత్తం పెద్ద ఎత్తున అభివృద్ధి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## పదో తరగతి వార్షిక పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

**-హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి**

**-పరీక్షల నిర్వహణపై అధికారులతో సమన్వయ సమావేశం..**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: ఫిబ్రవరి 28, (ప్రజాజ్యోతి):**
మార్చి 21 నుండి ప్రారంభమవుతున్న పదో తరగతి వార్షిక పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లను చేస్తున్నట్లు హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ. వెంకట్ రెడ్డి అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో పదో తరగతి వార్షిక పరీక్షల నిర్వహణ, ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. అదనపు జిల్లా కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో మొత్తం 12010 మంది విద్యార్థులు పదో తరగతి వార్షిక పరీక్షలు రాయనున్నారని అన్నారు. ఇందుకుగాను 67 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, మార్చి 21 నుండి ఏప్రిల్ 4 తేదీ వరకూ ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12.30 వరకూ పరీక్షలు జరుగుతాయన్నారు. పరీక్షల నిర్వహణకు 67మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 67మంది డిపార్ట్మెంట్ అధికారులు, 67 మంది సిట్టింగ్ స్క్వాడ్, ఇన్విజిలేటర్లు, ఇతర అధికారులను నియమించడం జరిగిందన్నారు. జిల్లాలో 6339 మంది బాలురు, 5671 మంది బాలికలు మొత్తం 12010 విద్యార్థినీ,విద్యార్థులు హాజరు కానున్నారని తెలిపారు, పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని విభాగాల శాఖల అధికారులు సమన్వయంతో కలిసి పని చేయాలని సూచించారు, ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి మాట్లాడుతూ జిల్లాలో పదో తరగతి వార్షిక పరీక్షల నిర్వహణకు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో చేస్తున్న నిర్వహణ ఏర్పాట్లను వివరించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, జిలా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి గోపాల్, డీఎల్పీఓ గంగాభవాని, పోస్టల్ అధికారి పాపాజీ, ఆర్టీసీ ఆర్ఎం ధరమ్ సింగ్, ఏటీవో అన్వర్ హుస్సేన్, విద్యుత్ శాఖ అధికారి గంగారెడ్డి, ఎంవిఐ వేణుగోపాల్, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు. 66



## ఓరుగల్లు ప్రజలకు మోడీ గిఫ్ట్..మామునూరు ఎయిర్ పోర్టు..!

**-వరంగల్ ప్రజల చిరకాల కోరికను నెరవేర్చిన ప్రధాని నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలిపిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవి కుమార్**



**వరంగల్,పిబ్రవరి 28, (ప్రజాజ్యోతి):**
తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రాచీన నగరం,రెండోవ రాజధానిగా పిలవబడుతున్న వరంగల్ కు రైల్వే పరిశ్రమలతో పాటు ఎయిర్పోర్ట్ ఇవ్వడంతో ఉన్నతశ్రేణి నగరంగా వరంగల్ మారనుందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ హర్షం వ్యక్తం చేశారు. అనంతరం రవి కుమార్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం వరంగల్ ప్రజల కోసం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, ఇప్పటికే స్మార్ట్ సిటీ,హృదయ్ పథకం,అమృత్ స్కింతో నగరాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన ఘనత దేశ ప్రధాని నరేంద్ర మోడీదేనని అన్నారు. మామునూరు ఎయిర్పోర్ట్ రాకతో జిల్లా ప్రజలకు మరింత అభివృద్ధి,ఉపాధి లభించునుందని, మామునుర్ ఎయిర్ పోర్టు రాకకు కృషి చేసిన ప్రధాని నరేంద్ర మోడీకి ,కేంద్రమంత్రి,బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డికి,కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వరంగల్ జిల్లా మామునూరు విమానాశ్రయం అభివృద్ధికి కేంద్రం ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మామూనూరు ఎయిర్ పోర్ట్ అభివృద్ధికి కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఉత్తర్వులు ఇచ్చారు. మామునూరు ఎయిర్పోర్టు నిర్మాణానికి అడ్డంకిగా ఉన్న 150 కి. మీ. ఒప్పందాన్ని జీఎంఆర్ సంస్థ విరమించుకుంది. ఇప్పటికే ఎయిర్పోర్టు పరిధిలో 696 ఎకరాల భూమి ఉంది. ఆ భూమికి అదనంగా మరో 253 ఎకరాల భూమిలో కొంత రన్వే విస్తరణ,టెర్మినల్ బిల్డింగ్,ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ),నేవిగేషన్ ఇన్స్ట్రుమెంట్ ఇన్స్టలేషన్ నిర్మాణాలు చేపట్టనున్నట్లు రోడ్లు,భవనాల శాఖ వెల్లడించింది. నిజాం కాలంలో మామునూరు నుంచి వాయుదూత్ విమానాలు నడిచేవి. భారత్, చైనా యుద్ధ సమయంలో కీలక సేవలందించాయి. దాదాపు 32 ఏళ్ల కిందట మూతపడిన మామునూరు విమానాశ్రయానికి మళ్లీ 'రెక్కలు' రానున్నాయి . అప్పుడప్పుడు శిక్షణ ఎయిర్ క్రాఫ్టు నడుస్తున్న ఈ విమానాశ్రయం నుంచి మళ్లీ విమానం ఎగరనుంది. హైదరాబాదు తో పాటు వరంగల్ నగరాన్ని కూడా ఉన్నత శ్రేణి నగరంగా తీర్చిదిద్దడం కోసం కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ సారధ్యంలో విస్తృతంగా కృషి చేస్తుంది. అందుకోసమే వరంగల్ నగరానికి గత పది హేనులలో స్మార్ట్ సిటీ,అమృత స్కీం, హృదయ్ పథకం వంటివి ప్రకటించి వాటికి నిధులు కేటాయించి వాటితో నగరాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడం జరిగింది. గత ప్రభుత్వం కొన్ని అడ్డంకులు సృష్టించడంతో జరగాల్సిన స్థాయిలో అభివృద్ధి జరగలేదు. కాజీపేట రైల్వే జంక్షన్ ను అభివృద్ధి చేయడమే కాకుండా జంక్షన్ కేంద్రంగా నూతన పరిశ్రమలను కూడా నెలకొల్పి ఇక్కడ యువతకు నరేంద్ర మోడీ పలు కీలక నిర్ణయాలు తీసుకొని ఆచరణలో పెట్టి చూపిస్తు న్నాడు. ఇటు నగరాన్ని అభివృద్ధి చేయడం కోసం ప్రత్యేక పథకాలు అమలు చేస్తూ మరోవైపు పరిశ్రమలు నెలకొల్పుతూనే వాటికి అనుసంధానం గా ఈ యొక్క మామనూరు ఎయిర్పో ర్టును అభివృద్ధి చేసి మరింత ఉన్నత శ్రేణి నగరంగా తీర్చిదిద్దడం కోసం నరేంద్ర మోడీ గారు వరంగల్ ప్రజల కోసం ఎంతో కృషి చేస్తున్నారని,వారికి జిల్లా ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు బిజెపి జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో రెండవ రాజధానిగా వరంగల్ నగరాన్ని తీర్చిదిద్దడం కోసం దేశ ప్రధాని నరేంద్ర మోడీని, విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుని ఒప్పించి అభివృద్ధికి బాటలు వేసిన కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి బండి సంజయ్ కి బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవి కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సంత్ సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గంను అనుసరించాలి

**-జిల్లా కలెక్టర్ దివాకర**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):**
సంత్ సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గంలో నడుస్తూ, ఆయన ఆశయాల సాధనకు కృషి చేసినప్పుడే ఆ మహనీయుడికి నిజమైన నివాళి అర్పించినట్లు అవుతుందని జిల్లా కలెక్టర్ దివాకర అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో శ్రీశ్రీశ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ వారి 286 జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంత్ సేవా లాల్ జయంతిని పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. 18వ శతాబ్దంలోనే అనేక ఆంక్షలతో కూడిన నాటి సమాజంలోనూ ఎన్నో అవరోధాలను అధిగమిస్తూ సేవాలాల్ మహారాజ్ సంఘ సంస్కర్తగా పనిచేశారని అన్నారు. ఆయన పరమపదించి దాదాపు 200 సంవత్సరాలు దాటినా కూడా సేవాలాల్ మహారాజ్ ను దైవంగా భావిస్తున్నారంటే ఆయన చేసిన బోధనలు, అనుసరించిన మార్గం ఎంత గొప్పదో అర్థం చేసుకోవచ్చని పేర్కొన్నారు. అహింసా మార్గాన్ని అవలంభించాలని, అనర్థాలకు కారణమయ్యే మద్యపానానికి దూరంగా ఉండాలని, మహిళలను గౌరవించాలని సేవాలాల్ చేసిన బోధనలు ప్రతి ఒక్కరికి అనుసరణీయమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా నిర్వహిస్తోందని అన్నారు. చదువు వలననే ఏ జాతి అయినా బాగుపడుతుందని, చదువు,ఆరోగ్యం మీద శ్రద్ధ కనబరచాలని,అభివృద్ధి చెందిన వారు మిగతా వారి ఉన్నతికి పాటుపడాలని, మనం ఏం చేయాలన్న వారి స్ఫూర్తి తీసుకొవాలన్నారు. సామాజిక రుగ్మతలను పారద్రోలేందుకు సేవాలాల్ మహారాజ్ గొప్పతనం గురించి, ఆయన చేసిన బోధనలు భవిష్యత్ తరానికి సైతం అందేలా కృషిచేయాల్సిన బాధ్యతను గుర్తెరిగి ముందుకుసాగాలని ఆయన సూచించారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ మాట్లాడుతూ.. సంత్ సేవాలాల్ బంజారా జాతి అభివృద్ధికి,వారి అభ్యున్నతికి 22 సూత్రాలను అందించారని అన్నారు. భాష వేషం కట్టు బొట్టు మన యొక్క సాంప్రదాయాలు మన పద్ధతులు కాపాడుకుంటేనే మనం పలానా ట్రైబల్ ఒక లంబాడిగా గుర్తిపు ఉంటుందని అన్నారు. ఏదైనా మారాలంటే మననుండే మారాలని, దానికోసం వారు చూపిన బాటలో నడవాలన్నారు. సామాజికంగా గిరిజనులు ఇంకా ఎదగాలని అన్నారు. సేవాలాల్ మహరాజ్ చెప్పిన విధంగా సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలని కోరారు. మాజీ గ్రంధాలయ చైర్మెన్ పోరిక గోవింద్ నాయక్ మాట్లాడుతూ.. బంజారా జాతి సేవాలాల్ చూపిన విధంగా ఏకతాటిపై ఉండాలని,మద్యం మాంసాలకు దూరంగా ఉండాలని,ఆయన ఆశయాలను సాధించి బంజారా సంస్కృతిని కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బంజారా స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీపథకంపనుల క్షేత్ర స్థాయిలో పరిశీలించిన:జిల్లా కలెక్టర్



**నర్సంపేట/పిబ్రవరి 28, (ప్రజాజ్యోతి):**
దుగ్గొండి మండలం చాపల బండ గ్రామంలో అధికారులతో కలిసి మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను క్షేత్ర స్థాయి లో పరిశీలించారు. ఉపాధి హామీ కూలీలలతో మమేకమై ఏమైనా సమస్యలు ఉన్నాయా అంటూ. అడిగి తెలుసుకున్నారు. కర్ణాల కుంట లో చేపడుతున్న ఈజీఎస్ పనుల ద్వారా నిర్మిస్తున్న ఫోమ్ ఫండ్ తవ్వకాల పనులను కలెక్టర్ పరిశీలించారు. కూలీలకు సరైన సౌకర్యాలు కల్పించాలని అర్హులందరికీ ఉపాధి పనులు కల్పించాలని ఆదేశించారు. అనంతరం చాపల బండ తండ లో ఈజీఎస్ పథకం క్రింద నాగపురి రాజేందర్ అనే రైతు ఎకరం భూమిలో డ్రాగన్ ఫ్రూట్ పంటను పరిశీలించి, సాగు విధానాన్ని తెలుసుకొని జిల్లా కలెక్టర్ ప్రశంసించారు. రాబోయే రోజుల్లో వ్యవసాయ రంగంలో మరింతగా ముందుకెళ్లాలని రైతుకు సూచించారు. ఉపాధి పనులలో ఎవరైనా అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని కలెక్టర్ అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ కౌశల్య దేవి జడ్పిసిఓ రామిరెడ్డి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సెయింట్ ఆన్స్ పాఠశాలలో ఘనంగా సైన్స్‌డే



**ఎల్కతుర్తి ఫిబ్రవరి 28(ప్రజాజ్యోతి):**
సైన్స్ డే సందర్భంగా శుక్రవారం రోజున ఎల్కతుర్తి మండలం శాంతినగర్ లోని సెయింట్ ఆన్స్ పాఠశాలలో ఘనంగా సైన్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ జ్యోతి మాట్లాడుతూ. పిల్లలు చదువు ఒక్కటే కాకుండా పిల్లలో వున్న సృజనత్మకథను సైన్స్ డే ద్వారా బయటికి తెలుస్తుందని తెలిపారు. విద్యార్థిని, విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాల సైన్స్ ప్రాజెక్టులను తిలకించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సిస్టర్ జ్యోతి, సిస్టర్ సౌభాగ్య, సిస్టర్ రాణి, పి టి సిస్టర్ ఉషారాణి, ఏ ప్రమీల, టి. రేవతి, ఎం సుమాంజలి, అనిత, పి భవాని, ఎం శ్రావణి, నవ్య, సుమతి, హారతి, మౌనిక, అన్నపూర్ణ, నీరజ, విద్యార్థులు విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు. 63

# శ్రీరామదండు 108 కమిటీ ఆధ్వర్యంలో అమావాస్య సందర్భంగా అన్నదాన వితరణ

**గార్ల, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి)**

గార్ల మండల కేంద్రంలో అమావాస్య రోజు అన్నదానం కార్యక్రమము శ్రీ రామదండు 108 కమిటీ ఆధ్వర్యం లో అంబేద్కర్ నగర్,పుట్టకోట బజార్లో ఉన్న రామాలయాల వద్ద నిర్వహించారు. శ్రీ రామదండు 108 కమిటీ సభ్యులు కట్టా రమేష్ మాట్లాడుతూ అమావాస్య అన్నదానం కార్యక్రమం ఎంతో తృప్తినిస్తుంది అన్నారు. అమవాస్య రోజు పేదలకు అన్నదానం చేయడం ఎంతో సంతృప్తినిస్తుందని అమవాస్య రోజు పేదలకు అన్నదానం చేయడం ఎంతో శుక్రవారం ఏర్పాటు చేసిన అమావాస్య అన్నదానం కార్యక్రమం లో అన్నారు. గత 8 నెలలు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అన్నదానం అంటేనే మనతో ఏ బంధం లేని నిరు పేదలను భగవంతునిగా భావించి చేసే మహత్కార్యం ఇదని, అన్నదానం జరిగే చోటకు భగవంతుడు పేదవారి రూపం దాల్చి వస్తాడని పురాణాలు చెపుతాయని ఆయన అన్నారు. గత 8 నెలలు గా ప్రతి అమవాస్య రోజు శ్రీ రామదండు 108 కమిటీ ఆధ్వర్యంలో పేదలకు చేసే అన్నదానంతో ఎంతో పుణ్యం, ఆత్మసంతృప్తి కలుగుతుందని ఆయన అన్నారు. అన్ని దానాలకెల్ల అన్నదానం గొప్పదని,ప్రతి ఒక్కరూ ఇదేస్ఫూర్తితో ఏదో ఒక రూపంలో దానాలను చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో కట్టా రమేష్,కోదుమురిరాకేష్,తాళ్ళపల్లిరోహిత్,అజ్మీర. హరికిషోర్ మరియు కుసుమురి పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు. 47



## గంగమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి విరాళం




**మరిపెడ,ఫిబ్రవరి28(ప్రజాజ్యోతి):**

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం రాంపురం గ్రామంలో యాదవ సంఘం కమిటీ ఆధ్వర్వంలో శ్రీ గంగమ్మ. తల్లి ఆలయ నిర్మాణం చేపట్టారు. ఈ నూతన ఆలయ నిర్మాణానికి ఆర్ జేఆర్ఎం డిగ్రీ కళాశాల అధినేత రావుల రంజిత్ రెడ్డిని శుక్రవారం మండల కేంద్రంలోని కళాశాలలో యాదవ సంఘం కమిటీ సభ్యులు కలిసి సహాయ సహకారాలు అందించాలని కోరారు. దీంతో వెంటనే స్పందించిన రావుల రంజిత్ రెడ్డి గుడి నిర్మాణానికి రూ. 50 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా రావుల రంజిత్ రెడ్డిని యాదవ సంఘం కమిటీ సభ్యులు ప్రత్యేకంగా అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసీ కొమ్ము నరేష్,మాడుగుల సోమన్న,కొమ్ము మల్లయ్య,వల్లపు లింగయ్య,కొమ్ము ఉప్పలయ్య,కొమ్ము మహేష్ తదితరులు పాల్గొన్నారు. 21

## విద్యార్థులు భావి భారత శాస్త్రజ్ఞులుగా ఎదగాలి-హెచ్ఎం అర్పిత

**నర్సంపేట/ఫిబ్రవరి28, (ప్రజాజ్యోతి):**

జెడ్పిహెచ్ఎస్ గురిజాల లో జాతీయ సైన్స్ దినోత్సవం స్ఫూర్తిదాయకంగా ఆలోచన దృక్పథాన్ని పెంపొందించే విధంగా నిర్వహించడం జరిగింది పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన ఈ జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి అర్పిత మేడం అధ్యక్షవహించారు ఈ సందర్భంగా హెచ్ఎం గారు మాట్లాడుతూ చిన్నారి విద్యార్థిని విద్యార్థులు చిన్ననాటి నుండే సైన్స్ ను అధ్యయనం చేయాలని శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని నిత్యజీవితంలో ఇమిడి ఉన్న సైన్స్ ను అవగాహన చేసుకోవాలని సైన్స్ లేనిదే ఈ జీవకోటి మొనగాడలేదని గ్రహించాలని అన్నారు శాస్త్రీయ దృక్పథం ఎందుకు ఏమిటి ఎలా అని హేతుబద్ధంగా ఆలోచించడం ద్వారా అలవడుతుం దని అప్పుడే సమాజము దేశము అభివృద్ధి పథంలో ప్రయాణిస్తుందని అన్నారు ప్రతి విద్యార్థి సివి రామన్ జీవిత చరిత్రను చదవాలని ఆయన జీవనశైలిని ఆయన జిజ్ఞాసను ఆ అకౌంటిత దీక్షను అవగాహన చేసుకుని భావిభారత శాస్త్రజ్ఞులుగా ఎదగాలని అన్నారు మన దేశానికి నోబెల్ బహుమతులను సంపాదించి పెట్టాలని




ఉద్బోధించారు జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా చిత్రలేఖనం వ్యాసరచన క్విజ్ క్విజ్ రంగోలి పజిల్ టెస్ట్ మిరియు సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు సైన్స్ కు సంబంధించిన పాటలు ఉపన్యాసాలతో విద్యార్థులు తమ ప్రత్యేకతను చాటుకున్నారు ఇట్టి కార్యక్రమాలలో పోటీలలో ప్రతిభా పాటవాన్ని కనపరిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు సైన్స్ దినోత్సవాన్ని స్ఫూర్తిదాయకంగా నిర్వహించిన సైన్స్ టీచర్స్ ఈ చంద్రశేఖర్ ఏ చంద్రకళ ఎం రాజేష్ లను హెచ్ఎం అభినందించారు . పాఠశాల ఉపాధ్యాయులు ఈ చంద్రశేఖర్, ఎమ్ఏ సాదత్, ఏ చంద్రకళ ,ఎం నాగరాణి, ఎండి రాయ బోస్ వి రవికుమార్ బి రవీందర్ బి రమేష్ సిహెచ్ సంతోష్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. 15